
నగరంలో పెరిగిన చలి

» పెందుర్తి అక్కిరెడ్డిపాలెంలో 14.8 డిగ్రీలు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నగరం, పరిసరాల్లో చలి గాలుల తీవ్రత పెరిగింది. ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వస్తున్న చలిగాలుల ప్రభావంతో ప్రజలు గజగజలాడుతున్నారు. అర్ధరాత్రి తరువాత చలి తీవ్రత పెరిగింది. తెల్లవారుజామున మంచు దట్టంగా కురుస్తుండంతో వణుకుతున్నారు. ఆదివారం పెందుర్తి దరి అక్కిరెడ్డిపాలెంలో 14.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఓల్డ్‌డెయిరీఫారంలో 16.9, పద్మనాభంలో 17.1, ఎయిర్‌పోర్టులో 17.4 డిగ్రీలు నమోదైంది. రా రెండుమూడు రోజుల్లో మరింత పెరుగుతుందని వాతావరణశాఖ తెలిపింది.



అప్పన్న సన్నిధిలో విరాట్ కోహ్లీ

సింహాచలంలోని వరాహలక్ష్మీ నృసింహస్వామిని భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆదివారం దర్శించుకున్నారు. కోహ్లీకి ఆలయ అధికారులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాత శాలువతో సత్కరించి, స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. - వార్త మెయిన్‌లో



ఆర్కే బీచ్‌లో కిక్కిరిసిన పర్యాటకులు

తీరానికి పోటెత్తిన జనం

తీరానికి జనం పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో కుటుంబాలతో సహా భారీగా తరలివచ్చారు. సముద్రంలో స్నానాలకు పలువురు ఆసక్తి చూపగా, ఇసుక తిన్నెల్లో కూర్చుని పలువురు ప్రకృతిని ఆస్వాదించారు. కాగా ఆర్‌కే బీచ్, తెన్నేటి పార్కు, రుషికొండ, భీమిలి బీచ్‌లు జనంతో కిక్కిరిశాయి. - విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

నిద్రావస్థలో డీ అడిక్షన్ సెంటర్!

- కేజీహెచ్‌లో బాధితులను ఇన్‌పేషెంట్లుగా చేర్చి వైద్య సేవలు అందించలేని పరిస్థితి
- ఐదు నెలల నుంచి సిబ్బంది జీతాలు పెండింగ్
- ఉన్నతాధికారులు దృష్టిసారిస్తే మేలు

విశాఖపట్నం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. దురలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలన్న ఉద్దేశంతో కేజీహెచ్‌లో డీఅడిక్షన్ సెంటర్‌ను 2020లో ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆశించిన స్థాయిలో వైద్యసేవలు అందడం లేదు. తప్పనిసరిగా మానసిక వైద్య నిపుణులు ఉండాలి. ఈ సెంటర్‌లో ఎంబీబీఎస్ చేసిన వైద్యులతో సేవలందిస్తున్నారు. సెంటర్‌కు వచ్చే బాధితుల ఆరోగ్య పరిస్థితిని బట్టి ఇన్‌పేషెంట్లుగా చేర్చుకోవాలి.ఈ కేంద్రం ఏర్పాటైనప్పటి నుంచి ఓపీ సేవలను మాత్రమే అందిస్తున్నారు. ఐపీ విభాగాన్ని పక్కన పెట్టేయడంతో ఇబ్బందులు తప్పడంలేదు. తీవ్రస్థాయిలో ఇబ్బంది పడే రోగులు పెదవాల్తేరులోని ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో చేరుతుండగా, మరికొంతమంది ప్రైవేటు ఆస్పత్రులకు ఆశ్రయిస్తున్నారు.

ఈ తరహా సమస్యలతో..

డీ అడిక్షన్ సెంటర్‌కు వచ్చే వారిలో ఎక్కువమంది మత్తుపదార్థాలకు బానిసలుగా మారిన వారే. వీరిలో దాదాపు 60 శాతం మంది 20 నుంచి 35 ఏళ్లలోపు యువత. వీరిలోనూ ఎక్కువగా మద్యానికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్న వారే ఎక్కువని అధికారులు చెబుతున్నారు. ఇంట్లోని వారి మాట వినే పరిస్థితి లేకపోవడం, అప్పులు చేయడం, ఇంటికి సరిగా రాకపోవడంతో కుటుంబసభ్యులు బలవంతంగా కేంద్రానికి తీసుకువస్తున్నారు. ఇక్కడ బాధితులకు కౌన్సెలింగ్‌తో పాటు మందులు, ఫ్యామిలీ కౌన్సెలింగ్‌తో సాధారణ స్థితికి



కేజీహెచ్‌లోని డీఅడిక్షన్ సెంటర్

తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మానసిక వైద్య నిపుణులు అందుబాటులో లేకపోవడంతో సేవలపై ప్రభావం పడుతోంది.

సుదూర ప్రాంతాల నుంచి..

కేంద్రానికి ప్రతిరోజూ 20 మంది రోగులు వస్తున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరిని ఇన్‌పేషెంట్‌గా చేర్చుకోవాల్సి ఉంటుంది. అయితేఇక్కడ ఐపీ విభాగం ఏర్పాటును అధికారులు పట్టించుకోకపోవడంతో ఓపీ సేవలకు మాత్రమే అందిస్తున్నారు.

సిబ్బంది కొరత..

కేంద్రంలో మానసిక వైద్య నిపుణులు లేరు. మెడికల్ ఆఫీసర్, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ఇద్దరు కౌన్సెలర్లు మాత్ర మే ఉన్నారు. ఇద్దరు మానసిక నిపుణులు, నర్సింగ్ సిబ్బందిని కేటాయిస్తే ఇన్‌పేషెంట్ విభాగాన్ని ప్రారంభించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కేంద్రానికి తొమ్మిది పోస్టులు మంజూరు కాగా, ఆరు గురు మాత్రమే పనిచేస్తున్నారు. వీరంతా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులే. వీరిలో ఒకరు సెలవులో ఉండడంతో సేవలపై ప్రభావం పడుతోంది. దీంతోపాటు గత ఐదునెలలుగా జీతాలు పెండింగ్‌లో పెట్టడంతో మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయి.

నేడు కొండగుడి మేరీమాత ఉత్సవం



- భారీగా తరలిరానున్న భక్తులు
- ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- 6వ పేజీలో

పారిశుధ్యం నిర్వహణపై దృష్టి

జీవీఎంసీ కమిషనర్ అర్ధరాత్రి తనిఖీలు

- నగరంలోని పలుప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన
- సిబ్బంది పేర్లు, హాజరు పట్టికపై ఆరా
- విధులకు 40 మంది గైర్హాజరైనట్టు నిర్ధారణ
- శానిటరీ సూపర్‌వైజర్ పనితీరుపై ఆగ్రహం

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నగరంలో పారిశుధ్య నిర్వహణపై ఆరోపణలు వెల్లువెత్తుతుండడంతో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ప్రత్యేక దృష్టి సారించారు. పారిశుధ్య నిర్వహణకు ప్రస్తుత సిబ్బంది సరిపోవడంలేదని, తాత్కాలిక ప్రాతిపదికన అదనపు సిబ్బందిని నియమిస్తున్నట్టు అధికారులు చెబుతుండడంపై ఇటీవల స్టాండింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు అనుమానాలు వ్యక్తంచేశారు. తాను బీచ్‌రోడ్డులో తనిఖీ చేయడానికి వెళితే హాజరు కంటే తక్కువ సిబ్బంది



సిరిపురం కూడలిలో శనివారం అర్ధరాత్రి పారిశుధ్య సిబ్బందితో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

విధుల్లో ఉన్నట్టు తేలిందని మేయర్ పీలా శ్రీనివాసరావు అసంతృప్తి వ్యక్తం చేయడంతో కమిషనర్ రంగంలోకి దిగారు. పారిశుధ్య నిర్వహణ తీరును తెలుసుకునేందుకు శనివారం అర్ధరాత్రి నగరంలోని పలు ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోపణల్లోని వాస్తవాలను నిగ్గుతేల్చాలని భావించినట్టు తెలిసింది.

జీవీఎంసీ నిధులు భారీగా ఖర్చవుతున్నా ఫలితం కనిపించడం లేదని మేయర్‌తో సహా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేయడం, అధికారుల పర్యవేక్షణ లోపానికి తోడు కాంట్రాక్టర్‌తో పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది కుమ్మక్కై కార్మికుల హాజరులో అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిషనర్ నగరంలోని డైమండ్ పార్క్, ఆర్టీసీ కాంప్లెక్స్, సిరిపురం జంక్షన్, సత్యం జంక్షన్, సీతమ్మధార తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను తనిఖీ చేశారు. జోన్-3 పరిధిలో 375 మంది రాత్రి పారిశుధ్య నిర్వహణ పనులు నిర్వహిస్తుండడంతో వారి హాజరుపట్టికతోపాటు ఎవరెక్కడ పనిచేస్తున్నారనే సమాచారం ఆధారంగా పనుల్లో ఉన్న కార్మికులను పరిశీలించారు. కార్మికుల వద్దకు వెళ్లి వారిపేర్లను తెలుసుకుని హాజరుపట్టికలో ఉన్న వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా 12 శాతం (సుమారు 40 మంది) విధులకు గైర్హాజరైనట్టు కమిషనర్

... మిగతా 6వ పేజీలో

ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా పరికరాలు

- ప్రాథమిక పాఠశాలలకు రూ.10 వేలు, యూపీ స్కూళ్లకు రూ.17 వేలు
- ఉన్నత పాఠశాలలకు రూ.30 వేల విలువైనవి పంపిణీ



పాఠశాలలకు వచ్చిన క్రీడా పరికరాలు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల శారీరక, మానసిక దారుఢ్యం పెంపొందించేందుకుగాను ప్రభుత్వం పాఠశాలలకు క్రీడా పరికరాలు పంపిణీ చేసింది. ప్రాథమిక పాఠశాలలకు రూ.10 వేలు, యూపీ పాఠశాలలకు రూ.17 వేలు, ఉన్నత పాఠశాలలకు రూ.25 వేల నుంచి రూ.30 వేల విలువైన పరికరాలు సరఫరా చేసింది.

ప్రతి పాఠశాల నుంచి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యా శాఖ ఇండెంట్ తీసుకుంది. ఈ మేరకు క్రికెట్ బ్యాట్లు, బాల్స్,చెస్, క్యారమ్‌బోర్డు, వాలీబాల్, త్రోబాల్, స్కిప్పింగ్ రోప్స్, టెన్నికాయిట్, షటిల్, ఫుట్‌బాల్, హాకీ, హ్యాండ్‌బాల్, ఖో-ఖో కిట్లు సరఫరా చేశారు. జిల్లాలో ప్రభుత్వ, జడ్పీ, జీవీఎంసీ యాజమాన్యాల పరిధిలో 565 పాఠశాలలు ఉండగా, ప్రతి పాఠశాలకు కిట్లు వచ్చాయి. స్కూల్ కాంప్లెక్స్‌లకు వచ్చిన కిట్లను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తీసుకువెళ్లారు. గతంలో ఉన్నతాధికారులకు తోచింది కొనుగోలు చేసి పాఠశాలలకు పంపేవారని, హెచ్‌ఎంల ఇండెంట్ మేరకు కిట్లు సరఫరా చేయడం ఇదే తొలిసారి అని చెబుతున్నారు. ఈ పర్యాయం నాణ్యతతో కూడిన పరికరాలు సరఫరా చేశారని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి ఎన్.లలిత్‌కుమార్ తెలిపారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్ చొరవ తీసుకోవడంతో విద్యార్థుల అభిరుచికి తగిన కిట్లు వచ్చాయన్నారు.

భువనేశ్వర్‌కు భారత్, దక్షిణాఫ్రికా క్రికెటర్లు

- సొంత నగరాలకు బయలుదేరిన కోహ్లీ, రోహిత్





నగరం నుంచి తిరుగుపయనమవుతున్న భారత్, సౌతాఫ్రికా జట్లు ఆటగాళ్లు

గోపాలపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో శనివారం జరిగిన వన్డే మ్యాచ్‌లో పాల్గొన్న భారత్, దక్షిణాఫ్రికా క్రికెటర్లు ఆదివారం తిరుగు పయనమయ్యారు. రాడిసన్ హోటల్ నుంచి మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ప్రత్యేక బస్సుల్లో ఇరుజట్ల ఆటగాళ్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. మంగళవారం కటక్‌లో తొలి టీ-20 మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో దక్షిణాఫ్రికా, భారత్ ఆటగాళ్లు ప్రత్యేక విమానంలో భువనేశ్వర్ వెళ్లారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కటక్ చేరుకుంటారు. కాగా విరాట్ కోహ్లీ, రోహిత్‌శర్మ మరో విమానంలో వారి సొంత నగరాలకు వెళ్లినట్టు సమాచారం.

చిన్నారులకు హెల్త్ కార్డులు

- జిల్లాలో 15 ఏళ్లలోపు 2,26,799 మందికి పంపిణీ
- ఏటా రెండు దశల్లో ఆరోగ్య పరీక్షలు
- కార్డుల్లో పూర్తి ఆరోగ్య సమాచారం నిక్షిప్తం



చిన్నారులకు అందిస్తున్న హెల్త్ కార్డు (బుక్), ఆర్‌బీఎస్‌కే

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చిన్నారుల హెల్త్ కార్డుల పంపిణీ ప్రక్రియను అధికారులు పూర్తిచేశారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య ప్రోగ్రామ్ (ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది. వైద్య పరీక్షల అనంతరం చిన్నారులకు ఆరోగ్య సమాచారంతో కూడిన హెల్త్‌కార్డులను అందిస్తోంది. ఇప్పటికే రెండు దశల్లో పరీక్షలు నిర్వహించిన ఆరోగ్యశాఖ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ

... మిగతా 6వ పేజీలో

పోలీసు శాఖకు శాశ్వత భవనాలు

- రూరల్ ఎస్పీ కార్యాలయంలో కోస్టల్ సెక్యూరిటీ హెడ్‌క్వార్టర్స్
- ఎస్పీ బంగ్లాలో సీనియర్ పోలీస్ ఆఫీసర్ల రీసెర్చి అండ్ ట్రైనింగ్ సెంటర్
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ సైబర్ సెక్యూరిటీ విభాగానికి ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదానం



త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పక్కన రూరల్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న కోస్టల్ సెక్యూరిటీ హెడ్‌క్వార్టర్స్



సీనియర్ పోలీస్ ఆఫీసర్ల రీసెర్చి అండ్ ట్రైనింగ్ సెంటర్‌కు కేటాయించిన రూరల్ ఎస్పీ బంగ్లా

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మూడున్నరేళ్ల క్రితం జిల్లాల విభజనతో విశాఖ రూరల్ ఎస్పీ కార్యాలయం అనకాపల్లికి తరలిపోయింది. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న ఈ కార్యాలయం, బంగ్లా, కైలాసగిరిలోని ఆర్మ్‌డ్ రిజర్వు ప్రధాన కార్యాలయం, సిబ్బంది క్వార్టర్స్, పరేడ్ మైదానం, అతిథిగృహాలను తాజాగా పోలీస్ శాఖలో పలు విభాగాలు కేటాయించారు.

ఈ మేరకు డీజీ కార్యాలయం గతనెలలోనే ఉత్తర్వులు జారీచేసింది. త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు అనుకుని ఉన్న రూరల్ ఎస్పీ కార్యాలయాన్ని కోస్టల్ సెక్యూరిటీ హెడ్‌క్వార్టర్స్‌కు కేటాయించారు. ఐజీ హోదా కలిగిన ఉన్నతాధికారి నేతృత్వంలో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకూ తీర ప్రాంత భద్రతను కోస్టల్ సెక్యూరిటీ పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం కోస్టల్ సెక్యూరిటీ హెడ్‌క్వార్టర్స్ సిరిపురం వీఎంఆర్‌డీఏ భవనంలో కొనసాగుతోంది. తాజా కేటాయింపుతో ఈ భవనానికి బోర్డు ఏర్పాటుచేసిన అధికారులు మరమ్మతులు చేయిస్తున్నారు. ఏయూ ఇంజనీరింగ్

... మిగతా 6వ పేజీలో

రేషన్ డిపోల్లో రాగులకు డిమాండ్



కార్డుదారులకు రాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రేషన్ డిపోల ద్వారా కార్డుదారులకు అందజేస్తున్న రాగులకు డిమాండ్ పెరిగింది. ఈ మేరకు బియ్యంలో మూడుకిలోలు తగ్గిస్తారు. జిల్లాలో 5.25 లక్షల కార్డుదారులుండగా ఈనెలకు 1577.3 టన్నుల రాగులు కేటాయించారు. అయితే 300 టన్నులు మాత్రమే వచ్చాయి. ఆదివారం వరకు 5.25 లక్షల మందిలో 71,698 మందికి (13.64 శాతం) 193 టన్నుల రాగులు పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రెండు మూడుసార్లు జిల్లాకు వచ్చిన రాగుల్లో నాణ్యత లేకపోవడంతో కార్డుదారులు విముఖత చూపారు. ఇప్పుడు వచ్చిన రాగులు నాణ్యంగా ఉండడంతో డిమాండ్ ఏర్పడింది. ఈ నెలలో డిమాండ్ మేరకు వచ్చేనెల ఇండెంట్ పెంచుతామని జిల్లా పౌరసరఫరాల అధికారి వి.భాస్కర్ తెలిపారు.



బీచ్ రోడ్డులో ఓపెన్ టాప్

బీచ్ రోడ్డులో ఓపెన్ టాప్ బస్సు పరుగులు

సాగర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ, జీవీఎంసీ స్మార్ట్ సిటీ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఓపెన్ టాప్ బస్సు ఆదివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఈ బస్సు సందర్శకులకు ఆహ్లాదం అందిస్తుండడంతో పాటు బీచ్ రోడ్డులో ప్రయాణించే వారికి కనువిందు చేస్తోంది.ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుస్తున్న ఈ బస్సు 11 స్టాప్‌ల్లో ఆగుతుంది. పెద్దలకు రూ. 263, పిల్లలకు రూ. 105 చార్జీ వసూలు చేస్తున్నారు. సర్వీసులు ఉదయం 9 గంటలకు ప్రారంభమై సాయంత్రం 7 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. ఒక్కసారి టికెట్ తీసుకుంటే ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సులో ఎన్నిసార్లు అయినా తిరగవచ్చు.

ప్రశాంతంగా ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ ప్రేమ్‌కుమార్

తగరపువలస, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ సర్టిఫికెట్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షను డీఈఓ పి.ప్రేమ్‌కుమార్ పరిశీలించారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల విద్యార్థులకు ఈకేంద్రాన్ని కేటాయించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏటా 8వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహిస్తుందని, పాసైన వారికి ఇంటర్ వరకు నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ. 12 వేలు చొప్పున ఉపకార వేతనం లభిస్తుందన్నారు. విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఇన్విజిలేషన్ చేస్తున్న ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. భీమిలిలోని జీవీఎంసీ పండిట్ నెహ్రూ ఉన్నత పాఠశాల, నెహ్రూ రోడ్‌లో ఉన్న జీవీఎంసీ సెంట్రల్ హైస్కూల్‌లోనూ ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష జరిగింది. మొత్తం మూడు కేంద్రాల్లో 573 మంది విద్యార్థులకు 549 మంది పరీక్షకు హాజరైనట్టు ఎంఈఓలు ఎం. శివరాణి, ఎ. జయప్రద తెలిపారు.

అప్పన్న సన్నిధిలో 'శంబాల' చిత్ర యూనిట్





కప్పస్తంభం వద్ద ఆది, అర్చన

సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహ స్వామిని 'శంబాల' చిత్రం హీరో, హీరోయిన్ ఆది,అర్చన అయ్యర్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ఆహ్వానం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న వారి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలివ్వగా అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

బోడమిట్టపాలెంలో అన్న సమారాధన

భీమునిపట్నం (రూరల్), డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బోడమిట్టపాలెం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అన్న సమారాధన నిర్వహించారు. ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు వారది అప్పలనాయుడు ఆధర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కన్వీనరు పంచకర్ల సందీప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కమిటీల ఇన్‌చార్జి శ్రీనుబాబు, మండల ప్రధాన కార్యదర్శి బీవీ కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు సూనిరెడ్డి, భీమిలి ఏఎంసీ డైరెక్టర్ గురునాయుడు, నగరపాలెం జనసేన పార్టీ అధ్యక్షుడు ఇదిపల్లి నానాజీ పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు ఆర్థిక సాయం

భీమునిపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : కరోనాతో రెండేళ్ల క్రితం మృతి చెందిన తమ చిన్ననాటి స్నేహితుడు పలుకూరి శ్రీనివాసరావు తల్లి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి సభ్యులు ఆమెకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం ఆమె నివాసానికి వెళ్లి ఈ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ సభ్యులు కాళ్ల సన్నీ, మొకర శ్రీరామ్, మునునూరి సూర్య శ్రీనివాస్, గుగ్గిళ్ళ సాయి, కట్టమూరి రమణారావు, విజ్జపు సత్యనారాయణ, మారోజు గోపి, పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

కొమ్మాది, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆరోగ్య సంరక్షణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరో వార్డు టీడీపీ అధ్యక్షుడు గోరే గురునాథ్ అన్నారు. పీఎంపాలెంలోని రామాలయం వద్ద ఉన్న అవంతి ఫంక్షన్ హాల్‌లో త్రిదండి చినజియర్‌స్వామి ఆదేశాల మేరకు వికసితరంగిణి ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీనివాసా చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యులు 200 మంది మహిళలకు బ్రెస్టు క్యాన్సర్, ఇతర వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జ్ పోతిన నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రుషికొండలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

సాగర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : భగవద్గీతను ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో అనుసరించాలని అక్షయపాత్ర సంస్థ ప్రతినిధి జితామిత్రాస్ అన్నారు. గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రుషికొండలో ఆదివారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచే సేవాభావం అలవరచుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రాథమిక వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ లక్ష్మీనారాయణ పర్యవేక్షించారు.

నేత్రపర్వంగా అప్పన్న నిత్య కల్యాణం



సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : వరాహ లక్ష్మీనృసింహ స్వామి ఆర్జిత నిత్య కల్యాణం ఆదివారం నేత్ర పర్వంగా సాగింది. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని, ఉభయ దేవేరులను శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం శాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. స్వామివారికి మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేష వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.



భీమిలి బీచ్‌లో సందర్శకులు



కైలాసగిరిపై పర్యాటకుల సందడి

పర్యాటక ప్రాంతాలు కిటకిట

సందర్శకులతో పోటెత్తిన రుషికొండ, భీమిలి తీరాలు

భీమునిపట్నం/సాగర్‌నగర్/ఎండాడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని పర్యాటక ప్రాంతాలైన రుషికొండ, సాగర్‌నగర్, కైలాసగిరి, తెన్నేటి పార్కు, జోడుగుళ్లపాలెం తీరం సందర్శకులతో ఆదివారం కిట కిటలాడాయి. పలు సంక్షేమ సంఘాలు, కుటుంబాలు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు తరలివచ్చి వనభోజనాలు చేసి, ఆట పాటలతో సందడిగా గడిపారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు నగరంలోని ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. రుషికొండ, సాగర్‌నగర్, భీమిలి బీచ్‌లలో సాయంత్రం చల్లని వాతావరణం, ఎగసి పడుతున్న అలలను వీక్షించి ఉల్లాసంగా గడిపారు. కొందరు సముద్రం స్నానాలు చేయగా, మరికొందరు ఇసుక తిన్నెల్లో ఆటలు ఆడారు. ఇసుక తెన్నులపై కూర్చుని ఎగసిపడే కెరటాలను వీక్షిస్తూ మధునానుభూతి పొందారు. రుషికొండ బీచ్‌లో ప్రైవేట్ పబ్లిక్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న బోటు షికార్ చేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపారు. మెరైన్ పోలీసులు,లైఫ్‌గార్డులు సముద్ర స్నానాలు చేస్తున్న వారిని ప్రమాదాలకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు హెచ్చరించారు. కాగా పర్యాటకులు అధికంగా తరలిరావడంతో బీచ్ రోడ్డులో విపరీతమైన రద్దీ ఏర్పడింది. పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. అప్పుఘర్ నుంచి సాగర్‌నగర్‌కు బైక్‌పై వెళ్లడానికి 40 నిమిషాలు పట్టింది.



పర్యాటకులతో కళకళలాడుతున్న రుషికొండ తీరం



భీమిలిలో లైట్ హౌస్ వైపు రోడ్‌లో వాహనాల రద్దీ

విద్యార్థులకు కళల్లోనూ ప్రావీణ్యం ఉండాలి

సింబయోసిస్ టెక్నాలజీ సీఈఓ నరేశ్‌కుమార్

మధురవాడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు చదువుతో పాటు కళల్లో కూడా ప్రావీణ్యం ఉండాలని సింబియోసిస్ టెక్నాలజీ ఫౌండర్, సీఈఓ ఓరుగంటి నరేశ్‌కుమార్ అన్నారు. స్థానిక బాలాజీ హైఫీల్డ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. పిల్లలను అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల చైర్మన్ మండవ రవికుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లోనూ తర్ఫీదు ఇస్తున్నామన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు వేసిన సోల్ ఆఫ్ ఇండియా నృత్య ప్రదర్శన సభికులను ఆకట్టుకుంది. అలాగే పలు పోటీల్లోని విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మండవ ప్రణీత్, జనరల్ మేనేజర్ జక్కి అహ్మద్‌ఖాన్, స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ, అకడమిక్ డైరెక్టర్ కె.శ్వేత, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న సింబయోసిస్ టెక్నాలజీ సీఈఓ నరేశ్‌కుమార్, చిత్రంలో స్కూల్ చైర్మన్ మండవ రవికుమార్, డైరెక్టర్లు ప్రణీత్, శ్వేత, ప్రిన్సిపాల్ పద్మజ, తదితరులు ఉన్నారు.

పాత్రికేయులకు వనసమారాధన అభినందనీయం

మధురవాడ,డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి) : నిత్యం పని ఒత్తిడితో ఉంటున్న పాత్రికేయులకు వనసమారాధన ఏర్పాటు చేయడం అభినందనీయమని నార్త్ ఏసీపీ జి. అప్పలరాజు అన్నారు. స్థానిక శిల్పారామంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న పాత్రికేయులు, పోలీసులు నిరంతరం పని ఒత్తిడితో ఉంటారని, ఇటువంటి కార్యక్రమాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఫెడరేషన్ నగర అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ, ఎస్‌బిఎస్‌ఎఫ్ సీఈఓ సునీల్ మహంతి, ఆయూష్ ఆసుపత్రి వైద్యుడు అమన్‌సాయి, నాయకులు పిళ్లా వెంకటరావు, మొల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

14న రాష్ట్ర నాగవంశ మహాసభలు

భీమునిపట్నం (రూరల్), డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : తాళ్లవలసలోని లెజెండ్ లేఅవుట్‌లో ఈనెల 14న రాష్ట్ర నాగవంశం మహాసభలు జరగనున్నాయి. ఈమేరకు ఆదివారం భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల నాయకులు తాళ్లవలసలో ఆహ్వాన పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. అప్పలనాయుడు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన నాగవంశీయుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటుభుక్త ముత్యాలరావు, లచ్చుబుగత గణపతిరావు, సురాల సత్యవర ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాలపై జీవీఎంసీ కొరడా

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆదివారం తొలగించారు. ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్)ను ప్రకటించింది. దీంతో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో భవనాలను పరిశీలిస్తున్నారు. ఆ సమయంలో బీపీఎస్ ప్రకటించిన తేదీ తర్వాత నిర్మించిన అదనపు అంతస్థులు ఉంటే వాటిని అధికారులు కూలగొట్టేస్తున్నారు.అందులోభాగంగా జోన్-4 పరిధి 29వ వార్డు ప్రకాశరావుపేటలో అదనంగా నిర్మించిన రెండంతస్థుల భవనం శ్లాబులు, 31వ వార్డు పరిధి చాకలిపేట, గాజువాకలోని శ్రీనగర్‌లో అనధికారభవనాలను తొలగించినట్టు చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన బీపీఎస్ ప్రకారం ఆగస్టు 31లోగా నిర్మించిన భవనాలను మాత్రమే క్రమబద్ధీకరిస్తారని, తర్వాత ఎవరైనా అనధికార నిర్మాణాలు చేపడితే తొలగిస్తామని హెచ్చరించారు.

దుర్గమ్మ ఘటాల ఊరేగింపు

మధురవాడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : గత నలభై రోజులుగా భవానీ దీక్ష తీసుకున్న భక్తులు మధురవాడ భవానీ పీఠం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘటాల ఊరేగింపు చేపట్టారు. మధురవాడ కూడలి నుంచి కారుషెడ్ వరకు కిలోమీటరు పొడవునా అమ్మవారి చిత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మధురవాడ పరిసరాల్లోని భక్తులు పాల్గొన్నారు.

పోలీసు శాఖకు శాశ్వత భవనాలు

... 5వ పేజీ తరువాయి

కళాశాలకు వెళ్లే మార్గం (ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురు రోడ్డు)లో ఉన్న ఎస్పీ బంగ్లాను సీనియర్ పోలీస్ ఆఫీసర్ల రీసెర్చి అండ్ ట్రైనింగ్‌కు అప్పగించారు. ప్రస్తుతం ఇక్కడ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కైలాసగిరిలోని ఆర్మ్‌డ్ రిజర్వు మైదానం, సిబ్బంది క్వార్టర్స్, ఇతర భవనాలను సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ సైబర్ సెక్యూరిటీ విభాగానికి కేటాయించారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో విశాలమైన మైదానం, క్వార్టర్స్ ఈ విభాగానికి కేటా యించారు. ఇదే ప్రాంతంలో గల ఎస్పీ అతిథి గృహాన్ని డీజీపీ రీజనల్ ఆపరేషనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు కేటాయించారు. ఆ భవనాలకు మరమ్మతులు చేయించి కొత్త విభాగాలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటుచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

'విశాఖ ఉక్కు సమస్యలు పరిష్కరించండి'

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విశాఖ ఉక్కు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు ఆదివారం పలువురు ఎంపీలను ఢిల్లీలో కలిసి వినతిపత్రాలు సమర్పించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నాయకుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కోలా ఎంపీ ఎం.మల్లేష్ బాబు, బెంగళూరు రూరల్ ఎంపీ డాక్టర్ సీఎన్ మంజునాథలను కలిసిన సీ ప్రతినిధులు కాటం ఎస్ఎన్ చంద్రరావు, కేవీడీ ప్రసాద్ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉక్కు రంగాన్ని స్ట్రాటజిక్ రంగంలో పెట్టాలని, కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో విలీనం చేయాలని కోరారు.

నేడు కొండగుడి మేరీమాత ఉత్సవం

» పాత పోస్టాఫీస్ కూడలి నుంచి కొండగుడి వరకు ట్రాఫిక్ ఆంక్షలు » పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం » ఆర్టీసీ ప్రత్యేక బస్సులు » విస్తృత పోలీసు బందోబస్తు

జ్ఞానాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విశాఖలో క్రైస్తవుల పుణ్యక్షేత్రమైన కొండగుడి అమలోద్భవి మాత (మేరీమాత)ను కులమతాలకు అతీతంగా భక్తులు దర్శించుకుంటారు. పుణ్యక్షేత్రంగా వెలుగొందుతూ, రోజ్ హిల్స్‌గా పిలిచే ఈ కొండగుడి ఉత్సవాలను నవంబరు 29 నుంచి ప్రారంభించారు. సోమవారం ప్రధానోత్సవం వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు పూర్తి చేశారు. ఉదయం, సాయంత్రం జపమాల, దివ్యబలి పూజ, నవదిన ప్రార్థనలు జరుపుతారు. మేరీమాతపై అపారమైన నమ్మకంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి కొండగుడికి చేరుకుని మొక్కులు తీర్చుకుని తలనీలాలు సమర్పిస్తారు. 157 ఏళ్ల ఘన చరిత్ర గల ఈ కొండను 1850 ప్రాంతంలో జడ్జిగా పనిచేసిన ఆంగ్లేయుడు రోజ్ నివసించేందుకు వీలుగా భవంతిని నిర్మించారు. ఆయన నుంచి 1867లో బిషప్ జాన్ మేరి టిస్కో కొనుగోలు చేసి 1876లో ప్రార్థనాలయంగా మార్చారు. క్రమేణా భక్తుల రాకతో 19వ శతాబ్దం నాటికి పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతూ లార్డుమాత గుహ, యేసేపు ప్రార్థన మందిరం వంటివి నిర్మించారు. 1904లో పెద్ద మందిరాన్ని నిర్మించారు. నడకదారి ఉన్న కొండకు 1973లో రహదారి సౌకర్యం కల్పించారు. ఏటా డిసెంబరు 8న నిర్వహించే తేరు ఉత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తారు. క్రైస్తవులు పెద్దసంఖ్యలో ఇందులో పాల్గొంటారు. ఈ ఉత్సవంలో ప్రస్తుతం మేరీమాత స్వరూపాన్ని భక్తులు మోస్తుండగా, ప్రారంభంలో పడవ ఆకారంలో తేరును ఊరేగించేవారు.

నేడు ప్రధాన ఉత్సవం

కొండగుడిపై ప్రధాన ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. పాతపోస్టాఫీస్ కూడలి సెయింట్ ఆలోషియష్ పాఠశాల నుంచి కొండగుడి రహదారి, ప్రార్థనామందిరం, లార్డుమాత గుహలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. నవదిన ప్రార్థనల కోసం ప్రత్యేక షెడ్లు నిర్మించారు. మేరీమాతకు భక్తులు సమర్పించిన ఆభరణాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. మేరీమాత చరిత్ర, కొండ విశిష్టతను తెలిపే పుస్తకాలు విక్రయిస్తున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. పోలీసులు పాత పోస్టాఫీస్ కూడలి వద్ద ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. తేరు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు అమలోద్భవి మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ కొండాల జోసెఫ్ తెలిపారు. పాతపోస్టాఫీస్ కూడలి సెయింట్ ఆలోషియస్ పాఠశాల నుంచి కొండగుడి వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర సాగే ఈ ఉత్సవంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు.



కొండగుడి ప్రార్థన మందిరం



భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

రూ.13.65 కోట్లతో డైట్ ఆధునికీకరణ

» ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అప్‌గ్రేడ్ చేయడంలో భాగంగా ఆధునికీకరణ పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన కళాశాల ఆవరణలో రూ. 13.65 కోట్లతో చేపట్టనున్న భవన సముదాయం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిపార్టుమెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా విశాఖ, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లోని డైట్ కళాశాలల అభివృద్ధికి రూ. 43.22 కోట్లు మంజూరు చేసిందన్నారు. అందులో భీమిలి కళాశాలకు రూ. 13.65 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఈ నిధులతో తరగతి గదులు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 4.80 కోట్లు, రూ. 3.60 కోట్లతో రెండు హాస్టల్ భవనాలు, స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, డిజిటలైజేషన్‌కు రూ. 1.16 కోట్లు, స్టాఫ్ క్వార్టర్స్‌కు రూ. 1.03 కోట్లు, క్యాంటీన్, ఫర్నీచర్, స్పోర్ట్స్, రిక్రియేషన్ సదుపాయాల కల్పనకు రూ. 1.68 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు పనులన్నీ పూర్తయిన తర్వాత డైట్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సీఓఈ డైట్‌గా నామకరణం చేస్తారన్నారు. డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు. విద్యాశాఖ ఆర్‌జేడీ విజయ భాస్కర్, డీఈఓ ప్రేమ్‌కుమార్, సమగ్రశిక్ష ఏపీసీ జె. చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్. నరసింహారావు, భీమిలి జోనల్ కమిషనరు అయ్యప్పనాయుడు, ఎంఈవోలు శివరాణి, జయప్రద, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, టీడీపీ భీమిలి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గొలగాని నరేంద్రకుమార్, కనకల అప్పలనాయుడు, యరబాల అనిల్ ప్రసాద్ పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి



భవనాలను ప్రారంభిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి

ఆనందపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఆదివారం ఆయన ఎల్‌వీపాలెం పంచాయతీ నేల్తేరు కేజీబీవీలో మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ తన సొంత నిధులతో నిర్మించిన మెగా లైబ్రరీ, క్రీడా మైదానం, సమావేశ హాలును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంకిత భావం, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని చెప్పారు. సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, నియమిత వ్యాయామం ప్రతిఒక్కరి జీవన విధానంలో భాగం కావాలన్నారు. దాత సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కేజీబీవీని తమ అసోసియేషన్ దత్తత తీసుకుని దేశంలోనే నెంబర వన్ స్కూల్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రేమ్‌కుమార్, సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ జోగి చంద్రశేఖరరావు, ఆర్‌జేడీ విజయ్ భాస్కర్, జీసీడీఓ శ్రీదేవి, టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ పాల్గొన్నారు.

చిన్నారులకు హెల్త్‌కార్డులు

... 5వ పేజీ తరువాయి

పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న 2,26,799 మంది చిన్నారులకు ఆరోగ్య సమాచారంతో కూడిన కార్డులను అందించింది. వీరిలో ఆరునుంచి ఐదేళ్లలోపు వయసు కలిగిన అంగన్‌వాడీ కేంద్రాల్లోని 90,152 మంది చిన్నారులు, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న 62,569 మంది, ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 74,230 మంది విద్యార్థులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఆరు నెలల నుంచి ఐదేళ్లలోపు పదివేల మంది, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 16 వేల మంది, ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 20 వేల మందికి కొత్త కార్డులను అందించారు. మొత్తంగా జిల్లాలో సుమారు 2.27 లక్షల మందికి పంపిణీ చేశారు.

పరీక్షల నిర్వహణ ఇలా..

రాష్ట్రీయ బాలస్వాస్థ్య ప్రోగ్రామ్ (ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా చిన్నారులకు ప్రభుత్వం ఏటా రెండుసార్లు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహిస్తోంది. మొదటి దశలో ఏఎన్‌ఎం, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌ఎహెచ్‌పీ) పాఠశాలలకు స్క్రీనింగ్ చేస్తారు. సమస్యలు గుర్తిస్తే రెండో దశ స్క్రీనింగ్ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళతారు. అక్కడ వైద్యుడు పరీక్షించి మందులు ఇస్తారు. అక్కడ పరిష్కరించలేని సమస్యలను గుర్తిస్తే డిస్ట్రిక్ ఎర్లీ ఇంట్రివెన్షన్ సెంటర్, బోధనాస్పత్రులకు తరలిస్తారు. అందుకు అవసరమైన ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఈ బాధ్యత స్థానిక ఆరోగ్యశాఖ సిబ్బంది చూసుకుంటారు. అవసరమైతే సర్జరీలు చేస్తారు. కొందరు చిన్నారుల్లో గ్రహణం మొర్రి, పుట్టుకతో వినికిడి సమస్య, మాట్లాడలేకపోవడం వంటి ఇబ్బందులను గుర్తిస్తే వైద్య సేవలు అందిస్తారు.

హెల్త్ కార్డులో సమాచారం

చిన్నారులకు అందించిన హెల్త్ కార్డు 'బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష' పేరుతో ఉంటుంది. వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత విద్యార్థికి సంబంధించిన ఆరోగ్య సమాచారాన్ని పొందుపరుస్తారు. ఈ హెల్త్ కార్డు (బుక్)లో చిన్నారి ఎత్తు, బరువుతోపాటు మరో ఏడు రకాల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలుంటాయి. విద్యార్థి వయసు, చదువు, స్కూల్/అంగన్‌వాడీ కేంద్రం, తల్లిదండ్రుల పేర్లు, చిరునామాతో కూడిన వివరాలు ఉంటాయి. ఈ స్క్రీనింగ్ ప్రక్రియలో వ్యాధులు (డిసీజెస్), శరీర అభివృద్ధిలో ఆలస్యం (డెవలప్‌మెంట్ డిలేస్), వైకల్యం (డిఫార్మిటీస్), డెఫీషియెన్సీ(లోపాలు) గుర్తిస్తారు. సమస్యలను తల్లిదండ్రులు ఆలస్యంగా గుర్తిస్తే మెరుగైన వైద్య సేవలు సాధ్యం కాదని ఆర్‌బీఎస్‌కే కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.హారిక తెలిపారు. వాటిని ముందుగా గుర్తించే ందుకు వీలుగా ప్రభుత్వం స్క్రీనింగ్ చేయిస్తోందన్నారు.

పారిశుధ్యం నిర్వహణపై దృష్టి

... 5వ పేజీ తరువాయి

గుర్తించారు. దీనిపై అధికారులతో మాట్లాడి కారణాలు తెలుసుకోవాలని నిర్ణయించినట్టు తెలిసింది.

కార్మికులతో మాటామంతీ

ఈ సందర్భంగా కమిషనర్ పారిశుధ్య కార్మికుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. రాత్రి సమయంలో పారిశుధ్య నిర్వహణపనులు, నగర పరిశుభ్రత, కాలుష్య నియంత్రణ, ప్రజల ఆరోగ్యం, నగర సుందరీకరణ వంటి కీలకమైన బాధ్యతలను కార్మికులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. అందరూ బాధ్యతతో పనిచేసి నగరానికి ప్రత్యేకగుర్తింపు తీసుకురావాలని కోరారు.వాణిజ్య ప్రాంతాల్లో చెత్త సేకరణ,వ్యర్థాల నిర్వహణ, సమయానికి వ్యర్థాలను తొలగించడం అత్యంత ముఖ్యమన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుకవైపు ఉన్న ప్యాకేజీ-15 ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ఏర్పాటుచేసిన దుకాణాన్ని తొలగించాలని, లేదంటే ప్రతీ దుకాణానికి రూ.పదివేలు జరిమానా విధించాలని పారిశుధ్య నిర్వహణ సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. రాత్రిపూట పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించాల్సిన శానిటరీ సూపర్‌వైజర్-2 ఫీల్డ్‌లో లేకపోవడంతో ఫోన్‌లో ప్రజారోగ్యవిభాగం అధికారుల నుంచి సమాచారం సేకరించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


పూడ్చిన గోతులు

గోతులు పూడ్చివేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ పరిధిలోని 16వ వార్డులో ఆటోమోటివ్ జంక్షన్ నుంచి హెచ్‌బీకాలనీ జంక్షన్ వరకు అడుగడుగునా గోతులే దర్శనమిచ్చేవి. ఈ సమస్యపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన కథనానికి కార్పొరేటర్ మొల్లి లక్ష్మి స్పందించారు. పూర్తి స్థాయిలో రోడ్లను నిర్మించకపోయినా వాహనచోదకులకు ఇబ్బంది లేకుండా గోతులను పూడ్చేసి, తారు వేశారు. చాలా కాలం నుంచి ఎదుర్కొంటున్న తమ సమస్యను ప్రచురించి, పరిష్కారం చూపినందుకు ఆంధ్రజ్యోతికి వాహనచోదకులు కృతజ్ఞతలు తెలిపారు.

జంతు ప్రదర్శన శాలకు పోటెత్తిన సందర్శకులు


పులుల మోటు వద్ద సందర్శకులు

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జూపార్కుకు సందర్శకులు ఆదివారం పోటెత్తారు. కార్తీక మాసం ముగిసినప్పటికీ వన భోజనాల సందడి తగ్గలేదు. 8,781 మంది సందర్శించినట్లు క్యూరేటర్ మంగమ్మ తెలిపారు. ప్రవేశ రుసుము ద్వారా వారి నుంచి సుమారు రూ.6,41,670 ఆదాయం సమకూరినట్లు చెప్పారు. కంబాల కొండ నేచర్ పార్కుకు కూడా సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చారు.ఎక్కువగా కుల సంఘాల వారు కుటుంబ సమేతంగా విచ్చేశారు.

సినిమా గైడ్

- **ఆంధ్రా కింగ్ తాలూకా** : శరత్, మెలోడీ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం),
- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలనీ** : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ),
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **ది గర్ల్ ఫ్రెండ్** : శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 36, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు)46, గుత్తి/రవి వంకాయలు 42, బెండకాయలు 58, పచ్చిమిర్చి 40, బజ్జి పకోడి మిర్చి 58, కాకరకాయలు 48, బీరకాయలు 46, ఆనపకాయ 24, కాలీఫ్లవర్28, క్యాబేజి 20, క్యారెట్ 40, దొండకాయలు 32, బంగాళ దుంపలు 17, కాప్సికమ్ 64, అరటికాయ (పె) 7,మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 60, బరబాటి 42, పోటల్స్ 50, ముల్లంగి30, నిమ్మకాయలు (కిలో) 40, బద్ద చిక్కుడు 40, దోసకాయలు 22, పొటల్స్ 54, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 35, బీట్‌రూట్ 44, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 22, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద దుంప 50, దేముడు చిక్కుడు 60, పచ్చ బటానీ 90, గోరుచిక్కుడు 50, కూర పెండలం 38, పనసపొట్టు 200, కొండ ఉసిరి 70, కరివేపాకు (కిలో) 66, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 80, కర్రపెండలం 32, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	640
విజయనగరం	644
శ్రీకాకుళం	644

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	125
లైవ్ ధర	145
విత్ స్కిన్	260
స్కిన్‌లెస్	270

ఆర్గానిక్ మేళాకు విశేష స్పందన

మద్దిలపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఆర్గానిక్ మేళాకు ఆదివారం విశేషస్పందన లభించింది. మేళా చివరి రోజు కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు నగర ప్రజలు భారీగా తరలివచ్చారు. కొనుగోలుదార్లతో మేళా ప్రాంగణం కిక్కిరిసింది. నిత్యం రసాయన ఎరువులతో పండించిన ఆహారం తీసుకునే ప్రజలు ఆర్గానిక్ ఉత్పత్తుల కొనుగోలుకు ఆసక్తి చూపించారు. రసాయనాలు వినియోగించకుండా పండించిన ప్రకృతి పంటలు తీసుకునేందుకు స్టాల్స్ ముందు బారులు తీరారు.దీంతో ఆర్గానిక్ ఉత్పత్తులు భారీగా అమ్ముడయ్యాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రకృతి రైతులు ప్రదర్శించిన ఉత్పత్తులు ఆకర్షణగా నిలిచాయి. ఈ నెల 4 నుంచి 7 వరకు నిర్వహించిన మేళాకు వినియోగదారులు పెద్దఎత్తున పాల్గొని భారీగా విజయవంతం చేశారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి కుమారస్వామి, వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, హలో వైజాగ్, టెర్రస్‌గార్డెన్ గ్రూప్‌లు, గ్రీన్ క్లైమేట్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.


ఆర్గానిక్ మేళాకు పోటెత్తిన నగర ప్రజలు

సివిల్స్ శిక్షణ అర్హత పరీక్షకు 279 మంది హాజరు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని సర్దార్ గౌతు లచ్చన్న ఏపీ బీసీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్ అభ్యర్థుల ఉచిత శిక్షణకు ఆదివారం అర్హత పరీక్ష నిర్వహించారు. దీనికి 279 మంది హాజరయ్యారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి 349 మంది దరఖాస్తు చేసుకున్నారు. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాజేశ్వరి పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.


అర్హత పరీక్షకు హాజరైన అభ్యర్థులు

రాజకీయాలకు కులం రంగు పులమవద్దు

- అందరి ఓట్లతో అన్ని పదవులు గెలిచాను
- కాపుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలకు కులం రంగు పులమరాదని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. కాపు యువసేన అధ్యక్షుడు సేనాపతి వెంకటేశ ఆధ్వర్యంలో ముడసర్లోవ పార్కులో ఆదివారం ఏర్పాటు చేసిన కాపుల ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కులం తల్లి లాంటిదన్నారు. ఎవరైనా తన కులం పేరు చెప్పుకోవడానికి భయపడకూడదని, ధైర్యంగా చెప్పుకోగలగాలన్నారు. రాజకీయాల్లోకి వచ్చాక అన్నికులాల మద్దతుతో తాను ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీగా ఎంపికయ్యానని పేర్కొన్నారు. కానీ తన కులం కార్డు వల్లే మంత్రి పదవి తనను వరించిందన్నారు. అవసరమైనప్పుడు కుల సంఘాలను ఆదుకొని తగిన సహకారం అందించాలన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాలవలస యశస్విని, శివశంకర్ మాట్లాడుతూ కాపులంతా ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు.పార్టీలకు అతీతంగా ఈ ఆత్మీయ సమావేశాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన వెంకటేశ్‌ను అందరూ అభినందించారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, కొండా రాజీవ్‌గాంధీ, ఆకుల అప్పలసూరి, కంచర్ల సందీప్, గంట్ల శ్రీనుబాబు, పెద్దింటి ఉషశ్రీ, మజ్జి దేవిశ్రీ, ఏడువాక సన్యాసిరావు, అన్నం తిరుపతిరావు, డాక్టర్ నరాగరాజు, పలక శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



స్పిరిట్ రన్‌లో పాల్గొన్న నేవీ ఉద్యోగులు, బీజేపీ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

ఉత్సాహంగా వలంటరీ స్పిరిట్ రన్

బీచ్ రోడ్డు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సాగర తీరంలో ఆదివారం ఉదయం వలంటరీ స్పిరిట్ రన్ ఉత్సాహంగా సాగింది. పార్కు హోటల్ కూడలి వద్ద నుంచి కాళికామాత దేవాలయం వరకు నిర్వహించిన ఈ పరుగులో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు, నేవీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ రన్ 5 కి.మీ. విభాగాల్లో కొనసాగింది. బీజేపీ నగర మాజీ అధ్యక్షుడు రవీంద్ర మాట్లాడుతూ క్రీడలతో ఒత్తిడి దూరమై, మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం సొంతమవుతాయన్నారు. నిత్యం విధినిర్వహణలో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులంతా ఆసక్తి ఉన్న క్రీడాంశంలో సాధన చేయాలని సూచించారు.

అనంతరం ప్రతిభ కనబరిచినవారికి నిర్వాహకులు అవార్డులు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యోభా ఫౌండేషన్ యూత్ ఆఫ్ భారత్ వ్యవస్థాపకుడు రంగరాజు, పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కూటమి అధికారంలోకి రావడంతో 300 కి.మీ. నడక

జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు లక్ష్మీ రమణికి ఎమ్మెల్యే వెలగపూడి సాదర స్వాగతం


ద్వారకా తిరుమల నుంచి నడిచి విశాఖ వచ్చిన లక్ష్మీరమణిని అభినందిస్తున్న వెలగపూడి

ఎంవీపీకాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వైకాపా ప్రభుత్వ దుష్ట పరిపాలన నుంచి విముక్తి లభించి, కూటమి అధికారంలోకి వస్తే ద్వారకా తిరుమల నుంచి సింహాచలం వరకూ కాలినడకన వస్తానని మొక్కుకున్న జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి, ఆమె కుమారుడు సంజీవ్ చౌదరిలకు ఆదివారం ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సాదర స్వాగతం పలికారు. పదిహేను రోజుల క్రితం ద్వారకాతిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని బయలుదేరి, శనివారం విశాఖ చేరుకున్నారు. భగవంతుడి దయ వల్ల దుష్టపరిపాలన అంతమై మహిళల మేలు కోరే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని రమణి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడుపై అభిమానంతో ఒక మహిళ అయినప్పటికీ మూడు వందల కిలోమీటర్ల దూరం కాలినడకన వచ్చిన రమణి అభినందనీయురాలని వెలగపూడి అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోతనరెడ్డి, బాపిరాజు, బుగత సత్యనారాయణ, మోహనరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ పరిధిలోని 15వ వార్డు కొత్త వెంకోజీపాలెం భూలోకమాత ఆలయం వద్ద వార్డు టీడీపీ అధ్యక్షుడు మళ్ల రవికుమార్, ఇతర నాయకులు, జేడీఎస్ హాస్పిటల్(ఏఎంజీ) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక వైద్యులతో అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), నేత్ర, దంత పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు రాయితీ కల్పిస్తూ కార్డులిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది బుగత సత్యనారాయణ, టీడీపీ నాయకులు బోర ధనరెడ్డి, కె.మహేష్, యువత ఉపాధ్యక్షుడు ఆర్. నారాయణ పాల్గొన్నారు.

283 మందికి వైద్య పరీక్షలు

ఆరిలోవ : జీవీఎంసీ పరిధికి చెందిన 11వ వార్డులో టీడీపీ 11వ వార్డు ఇన్‌చార్జి రాగతి అచ్యుతరావు అధ్యక్షతన కేటరింగ్‌రాజు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచన మేరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ముస్తాపా కాలనీలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి సుమారు 283 మంది వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఉచితంగా మందులు, ప్రొటీన్ డబ్బాలు అందించారు. శిబిరంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు మాట్లాడుతూ ఈ వార్డులో మరిన్ని ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించాలని ఆయన క్యాటరింగ్ రాజును కోరారు. 11వ వార్డు అధ్యక్షుడు రాజారావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, స్థానిక నాయకులు సహకరించారు.

విమానయానరంగం సమస్య పరిష్కారంలో కేంద్ర మంత్రి విఫలం : వైసీపీ నేత గుడివాడ

మద్దిలపాలెం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): తీవ్ర సంక్షోభంలో ఉన్న విమానయానరంగం సమస్య పరిష్కరించడంలో ఆ శాఖ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు విఫలమయ్యారని అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ అమలు చేయడం వల్ల తలెత్తిన ఇబ్బందులు గుర్తించడంలో పౌరవిమానయాన శాఖ విఫలమైందన్నారు. దీనివల్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇండిగో విమానాల రద్దుతో దేశంలో తెలుగువారి పరువు, ప్రపంచంలో దేశం పరువు మంటగలిసిపోయాయన్నారు. ఉత్తరాంధ్ర నుంచి కేంద్రమంత్రిగా రామ్మోహన్‌నాయుడు ఎంపికైనప్పుడు చాలా సంతోషించామని, కానీ 18 నెలల్లో ఆ శాఖలో చూడని పరిస్థితులు ఇప్పుడు చూడాల్సి వచ్చిందన్నారు. విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటే టీడీపీ నేతలు లోకేశ్‌పర్యవేక్షిస్తున్నారని చెప్పడంతో ఆ పార్టీ తీరును జాతీయ మీడియా ఎండగట్టిందని చెప్పారు.

రెయిన్‌బో చిల్డ్రన్ ఆస్పత్రిలో అత్యవసర సేవలు

- 24/7 ఎమర్జన్సీ, ఓపీడీ సెంటర్‌ను ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి



కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ శంఖబ్రత బాగ్చి

సిరిపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సిరిపురంలోని రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో 24/7 అత్యవసర సేవలందించేందుకు ఏర్పాటు చేసిన ఎమర్జన్సీ ఓపీడీ కౌంటర్‌ను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వచ్చే అన్ని రకాల వ్యాధులకు అధునాతన వైద్యం అందించేలా రెయిన్‌బో ఆస్పత్రి నిర్వాహకులు ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. పిల్లలు బాగుంటేనే, కుటుంబాల్లో ఆనందం ఉంటుందన్నారు. తల్లీ బిడ్డల ఆరోగ్య సంరక్షణలో వైద్యుల పాత్ర ఎంతో ఉంటుందని తెలిపారు.పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండాలన్న తపన ప్రతి తల్లిదండ్రుల్లోనూ కనిపిస్తుందని, వారి మన్ననలు పొందేలా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సేవలు అందించాలని సూచించారు. సీనియర్ కన్సల్టెంట్ పిడియాట్రిషియన్ డాక్టర్ రజనీ ముఖర్జీ మాట్లాడుతూ పిల్లలకు అత్యవసర వైద్యం అందించి, వారి ప్రాణాలకు రక్షణగా నిలిచేందుకు ఆస్పత్రిలో అత్యవసర సేవల కేంద్రం ప్రారంభించామన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు ఓపీడీ సేవలు కొనసాగుతాయని డాక్టర్ శాశ్వత్ మహంతి తెలిపారు. అనంతరం కమిషనర్‌ను ఆస్పత్రి నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చుప్పన రాగసుధ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ-బెంగళూరు మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ-బెంగళూరు మధ్య ఒక ట్రిప్పు (రానుపోను) ప్రత్యేక రైలు నడుపుతున్నామని రైల్వే అధికారులు తెలిపారు. 08501 నంబరు గల రైలు ఈ నెల 8న మధ్యాహ్నం 3.20 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12.45 గంటలకు బెంగళూరు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08502 నంబరు గల రైలు ఈనెల 9న మధ్యాహ్నం 3.50 గంటలకు బెంగళూరులో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1.30 గంటలకు విశాఖ చేరుతుంది.

యాదవుల అభ్యున్నతికి కృషి

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



ఎమ్మెల్యే వంశీకృష్ణను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

మద్దిలపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): యాదవుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శివాజీపార్కులో ఆదివారం నిర్వహించిన శ్రీకృష్ణ సేవాసంఘం వన సమారాధనలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాదవులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేలా సంఘ నాయకులు పనిచేయాలన్నారు. యాదవుల్లో తారతమ్యాలు లేకుండా ఒకేతాటిపై పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని సూచించారు. యాదవులకు తన వైపు నుంచి ఎప్పుడూ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఆనందం ఇవ్వడంతో పాటు విద్యార్థులలో జ్ఞాపక శక్తిని పెంచుతాయని గ్రాస్ రూట్ విశాఖ జోన్ కన్వీనర్ సుస్మిత అన్నారు. ఆదివారం విశాఖ వ్యాలీ స్కూలు మైదానంలో ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన టోర్నీకి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొన్నాయని తెలిపారు. స్కూల్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ప్రతీ ఆదివారం ఈలీగ్ టోర్నమెంట్ జరుగుతుందన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం


ఎంవీపీ కాలనీలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎంవీపీ కాలనీలోని ఐఐఎం ఆడిటోరియంలో జేఎన్టీయూ కాకినాడలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ వైస్‌చాన్సలర్లు డాక్టర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్, డాక్టర్ వీవీ సుబ్బారావు పాల్గొన్నారు. 1965, 1975, 1980 బ్యాచ్‌ల విద్యార్థులు తమ కుటుంబాలతో హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పలు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించుకుని ఆనందంగా గడిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఉదయ్ భాస్కర్, ఈపీడీసీఎల్ డైరెక్టర్ టి.వనజా ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

ప్రపంచ విలువిద్య పోటీల్లో గణేష్ మణిరత్నంకు స్వర్ణం



విశాఖపట్నం స్పోర్ట్స్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇండోర్ వరల్డ్ అర్చరీ సిరీస్ టోర్నీలో విశాఖకు చెందిన తిరుమూరు గణేష్ మణిరత్నం స్వర్ణ పతకం సాధించాడు. చైనీస్ తైపీలో జరిగిన ఈ టోర్నీలో అండర్-21 పురుషుల కాంపౌండ్ ఈవెంట్‌లో భారత్ నుంచి ప్రాతినిధ్యం వహించిన గణేష్ మణిరత్నం అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా అర్చరీ సంఘం అధ్యక్షుడు పి.సూర్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్, ఇతర ప్రతినిధులు, సీనియర్ అర్చర్లు, కోచ్‌లు అభినందనలు తెలిపారు.

ట్రాఫిక్ బారికేడ్ల వితరణ



ట్రాఫిక్ బారికేడ్లను అందుకున్న పోలీసు అధికారులు

సీతంపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కొత్తగా రూపొందించిన ట్రాఫిక్ బారికేడ్లను ద్వారకానగర్‌లోని మాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి నగర ట్రాఫిక్ పోలీసులకు ఆదివారం అందజేసింది. ఆసుపత్రి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ కె.ప్రవీణ్‌కుమార్‌కు ఆసుపత్రి సీనియర్ జనరల్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాసరావు వీటిని అప్పగించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ ఎన్.వాసుదేవ్, తూర్పు ట్రాఫిక్ సర్కిల్ 1 ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీను, విశ్రాంత ఆర్ఎంఎస్ సి.బాబూరావు రెడ్డి పాల్గొన్నారు.

14వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా గొంప ధర్మారావు



సీతమ్మధార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 14వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా గొంప ధర్మారావు మరోసారి నియమితులయ్యారు. ఎంపీ శ్రీభరత్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీకి కొన్నేళ్లుగా సేవలు అందిస్తున్నానని, పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు.

మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌కు అదనపు సొబగులు

మురళీనగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌కు ఆధునిక హంగులు సమకూరుస్తున్నారు. పార్కులో వాకింగ్ ట్రాక్ ఆధునికీకరణతో పాటు, పిల్లల ఆటపరికరాల మరమ్మతు, ప్రహరీ నిర్మాణ పనులు పూర్తి చేశారు. మొక్కల పెంపకం, నిర్వహణకు నీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. కళావేదిక వద్ద అదనపు షెల్టరు నిర్మించి వాకర్స్ క్లబ్ కొత్త నేమ్ బోర్డును అమర్చారు. పార్కు అభివృద్ధికి జీవీఎంసీ మంజూరు చేసిన నిధులతో పాటు వాకర్స్ ఫండ్‌తో అదనపు వసతులు అందుబాటులోకి తెచ్చినట్లు క్లబ్ అధ్యక్షుడు ఎస్.భానుప్రకాష్ తెలిపారు. పార్కులో ప్రతి నెలా నిర్వహించే ఉచితవైద్య శిబిరంతో పాటు, ప్రత్యేక సందర్భాల్లో సభ్యులు సమావేశమయ్యే వేదికకు అదనపు హంగులు తీర్చిదిద్దారు. లైబ్రరీలో మరిన్ని పుస్తకాలు, దినపత్రికల్ని అందుబాటులోకి తీసుకొచ్చామని క్లబ్ కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.

ఓపెన్ టాప్ బస్ పరుగులు



బీచ్‌రోడ్డులో వెళ్తున్న ఓపెన్‌టాప్ బస్సు

సాగర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ, జీవీఎంసీ స్మార్ట్ సిటీ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఓపెన్ టాప్ బస్సు ఆదివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఈ బస్సు సందర్శకులకు ఆహ్లాదం అందిస్తుండడంతో పాటు బీచ్ రోడ్డులో ప్రయాణించే వారికి కనువిందు చేస్తోంది.ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుస్తున్న ఈ బస్సు 11 స్టాప్‌ల్లో ఆగుతుంది. పెద్దలకు రూ. 263, పిల్లలకు రూ. 105 చార్జీ వసూలు చేస్తున్నారు. సర్వీసులు ఉదయం 9 గంటలకు ప్రారంభమై సాయంత్రం 7 గంటల వరకు అందు బాటులో ఉంటాయి. ఒక్కసారి టికెట్ తీసుకుంటే ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సులో ఎన్నిసార్లు అయినా తిరగవచ్చు.

మురుగునీటితో ఇబ్బందులు



టీపీటీ కాలనీ రోడ్డులో పొంగిపొర్లుతున్న మురుగు నీరు

సీతమ్మధార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖ 24వ వార్డు సీతమ్మధార టీపీటీ కాలనీలో గల బృందావన పార్కు పక్క రోడ్డులో యూజీడీ నుంచి మురుగునీరు పొంగిపొర్లుతోంది. ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లడంతో పాటు మురుగు నీరు రోడ్డుపైనే పారుతోంది. దీంతో అటుగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. రోడ్డుకు రెండువైపులా పెద్ద ఎత్తున మురుగునీరు పారుతోంది.

నేడు కొండగుడి మేరీమాత ఉత్సవం

» పాతపోస్టాఫీస్ కూడలి నుంచి కొండగుడి వరకు ట్రాఫిక్ ఆంక్షలు » పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం » ఆర్టీసీ ప్రత్యేక బస్సులు » విస్తృత పోలీసు బందోబస్తు

జ్ఞానాపురం/మహారాణిపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విశాఖలో క్రైస్తవుల పుణ్యక్షేత్రమైన కొండగుడి అమలోద్భవి మాత (మేరీమాత)ను కులమతాలకు అతీతంగా భక్తులు దర్శించుకుంటారు. పుణ్యక్షేత్రంగా వెలుగొందుతూ, రోజ్ హిల్స్‌గా పిలిచే ఈ కొండగుడి ఉత్సవాలను నవంబరు 29 నుంచి ప్రారంభించారు. సోమవారం ప్రధానోత్సవం వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు పూర్తి చేశారు. ఉదయం, సాయంత్రం జపమాల, దివ్యబలిపూజ, నవదిన ప్రార్థనలు జరుపుతారు. మేరీమాతపై అపారమైన నమ్మకంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి కొండగుడికి చేరుకుని మొక్కులు తీర్చుకుని తలనీలాలు సమర్పిస్తారు. 157 ఏళ్ల ఘన చరిత్ర గల ఈ కొండను 1850 ప్రాంతంలో జడ్జిగా పనిచేసిన ఆంగ్లేయుడు రోజ్ నివసించేందుకు వీలుగా భవంతిని నిర్మించారు. ఆయన నుంచి 1867లో బిషప్ జాన్ మేరి టిస్సో కొనుగోలు చేసి 1876లో ప్రార్థనాలయంగా మార్చారు. క్రమేణా భక్తుల రాకతో 19వ శతాబ్దం నాటికి పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతూ లార్దుమాత గుహ, యేసేపు ప్రార్థన మందిరం వంటివి నిర్మించారు. 1904లో పెద్ద మందిరాన్ని నిర్మించారు. నడకదారి ఉన్న కొండకు 1973లో రహదారి సౌకర్యం కల్పించారు. ఏటా డిసెంబరు 8న నిర్వహించే తేరు ఉత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తారు. క్రైస్తవులు పెద్దసంఖ్యలో ఇందులో పాల్గొంటారు. ఈ ఉత్సవంలో ప్రస్తుతం మేరీమాత స్వరూపాన్ని భక్తులు మోస్తుండగా, ప్రారంభంలో పడవ ఆకారంలో తేరును ఊరేగించేవారు.

ప్రధాన ఉత్సవం నేడే

కొండగుడిపై ప్రధాన ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. పాతపోస్టాఫీస్ కూడలి సెయింట్ ఆలోషియస్ పాఠశాల నుంచి కొండగుడి రహదారి, ప్రార్థనామందిరం, లార్దుమాత గుహలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. నవదిన ప్రార్థనల కోసం ప్రత్యేక షెడ్లు నిర్మించారు. మేరీమాతకు భక్తులు సమర్పించిన ఆభరణాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. మేరీమాత చరిత్ర, కొండ విశిష్టతను తెలిపే పుస్తకాలు విక్రయిస్తున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. పోలీసులు పాత పోస్టాఫీస్ కూడలి వద్ద ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. తేరు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిరచనున్నట్లు అమలోద్భవి మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ కొండాల జోసెఫ్ తెలిపారు. పాతపోస్టాఫీస్ కూడలి సెయింట్ ఆలోషియస్ పాఠశాల నుంచి కొండగుడి వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర సాగే ఈ ఉత్సవంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు.



కొండగుడి ప్రార్థన మందిరం

‘శంబాల’ అందరినీ అలరిస్తుంది

సినీనటుడు ఆది సాయికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న హీరో ఆది

అక్కయ్యపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శంబాల చిత్ర యూనిట్ ఆదివారం వైజాగ్‌లో సందడి చేసింది. హీరోహీరోయిన్లు ఆది సాయికుమార్, అర్చన, నటులు ఇంద్రనీల్, లక్ష్మణ్‌లు డైమండ్ పార్కు సమీపంలోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ ఈ నెల 25న దేశవ్యాప్తంగా తెలుగు, హిందీ భాషల్లో విడుదలవుతున్న ఈ సినిమా ప్రతి ఒక్కరినీ అలరిస్తుందన్నారు. ప్రతిసారి తనను వైజాగ్ వాసులు ఎంతో ఆదరిస్తున్నారని, తన తాతది విజయనగరమని, అమ్మమ్మది శ్రీకాకుళం అని, తాను శ్రీకాకుళంలోనే జన్మించానని పేర్కొన్నారు. తాను వైజాగ్‌లో స్టార్ మేకర్ సత్యానంద్ దగ్గర సినిమాకి సంబంధించిన కోర్స్‌లో శిక్షణ పొందానని తెలిపారు. తన అభిమానుల కోసం త్వరలో మంచి ప్రేమ కథాచిత్రంలో నటించనున్నట్లు వెల్లడించారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో వేద సభ



వేద సభలో పాల్గొన్న పండితులు, అర్చకులు, అధికారులు

మహారాణిపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో వేద సభ, అర్చక సదస్సు ఆదివారం ఘనంగా జరిగింది. వన్‌టౌన్ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం సదస్సు నిర్వహించారు. 30 మంది వేద పండితులు, 30 మంది అర్చకులతో ముష్టి భీమ శంకర శాస్త్రి, ముష్టి వెంకటేశ్వర ఘనాపాఠి, కోట పంచముఖి శర్మ, ప్రధాన అర్చకులు కొడమంచిలి శ్రీనివాస శర్మ, ముఖ్య అర్చకుడు బి.ఎన్.ఎస్.భట్టర్, అర్చకుడు మణికంఠ తదితరులు పాల్గొని చతుర్వేదాల విశిష్టత వైఖానస, స్మార్తం, శైవాగమం, పంచరాత్రం ఆగమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ అధికారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ఘంటసాల పాటలు అజరామరం



ఘంటసాల గీతాలు ఆలపిస్తున్న గాయనీగాయకులు

డాబాగార్డెన్స్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఘంటసాల పాడిన పాటలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని పారిశ్రామికవేత్త చెరువు రామకోటయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో అమర గాయకులు ఘంటసాల 103వ జయంతి సందర్భంగా కళాంజలి, న్యూ రోషన్ లాల్ ఆర్కెస్ట్రా సంయుక్త ఆధ్వర్యంలో ‘కొండ గాలి తిరిగింది’ శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ కందుల నాగరాజు, బీజేపీ నాయకురాలు కె.సుహాసినీ ఆనంద్, విశాఖ సకల కళాకారుల గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, రాజేంద్రప్రసాద్, ఆడారి కిషోర్‌కుమార్, గంట్ల శ్రీను బాబు, శ్రీరంగం పద్మినితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల తెలుగువారు కావడం మనందరి అదృష్టమన్నారు. వివిధ రంగాల ప్రముఖులు మాట్లాడుతూ ఘంటసాల గొంతు నుంచి వచ్చిన పాటలు వింటే మనసు పులకిస్తుందన్నారు. తదుపరి గాయనీ గాయకులు రాజేంద్రప్రసాద్, మంగవేణి, రంజిత, కేఎన్ ప్రకాష్, శ్రీయ, రామ్ నరసింహం, సుజాత, సుహాసిని ఆలపించిన కొండగాలితిరిగింది... రావే..అమ్మమ్మమ్మ తెలిసిందిలా...కలనైనా నీ తలపే వంటి గీతాలు ప్రేక్షకులను అలరించాయి.

మానవ హక్కులతోనే దోపిడీకి చెక్

» ఆచార్య బాలమోహన్ దాస్



సమావేశంలో మాట్లాడుతున్న బాలమోహన్ దాస్

సీతమ్మధార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): హక్కులు మనిషి పుట్టకతోనే వస్తాయని, వాటిని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆచార్య బాల మోహన్ దాస్ అన్నారు. దోపిడీల నివారణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు మానవ హక్కులు అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినం పురస్కరించుకొని బుల్లయ్య కళాశాల గాంధీ సెంటర్‌లో బీవీ ఫౌండేషన్ అండ్ హార్మోనీ, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా విచ్చేసిన ఆచార్య వి.బాల మోహన్ దాస్, ఆచార్య కె.రవి, ఏయూ ఆచార్యులు డాక్టర్ ప్రియాంకలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వ్యక్తిగత వికాసానికి సమాజ ప్రగతికి, ప్రపంచ శాంతికి మానవ హక్కుల అవసరం ఎంతో ఉందన్నారు. హక్కులు ఎవరి భిక్ష కాదని, వాటిని చైతన్యంతో సాధించుకోవాలని, అందుకు యువత అవగాహన పెంచుకోవాలని సూచించారు. అవినీతి, గూండాయిజం, పేదరికం, మూఢాచారాలు, నిరక్షరాస్యత, కుల వివక్షలు మానవ హక్కులను కాల రాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీవీ ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోని అండ్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థ చైర్మన్ నరవ ప్రకాశరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరుణ, బ్రహ్మకుమారి రామేశ్వరి, ఇందిరా ప్రియదర్శిని, శివాజీ, బంగార్రాజు, డాక్టర్ బాబ్జి, నరేష్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్ రోడ్డులో లారీల తిష్ఠ



మురళీనగర్‌లో రోడ్డుపైనే నిలిపిన లారీలు

మురళీనగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఉత్తర నియోజకవర్గ ప్రాంతాల్లో నిషిద్ధ సమయాల్లో లారీ, భారీ సరుకు రవాణా వాహనాలు యథేచ్ఛగా తిరుగాడుతున్నాయి. రద్దీ సమయాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం వేళల్లో 4 నుంచి 8 గంటల వరకు లారీల రాకపోకలపై నగర పాలక సంస్థ, పోలీస్ శాఖ నుంచి నిషేధాజ్ఞలు ఉన్నా ప్రవేశిస్తున్నాయి. బస్సులు తిరిగే మెయిన్‌రోడ్లలోనే పార్కింగ్ చేసి వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో నిత్యం రద్దీగా ఉండే మాధవధార ఆర్అండ్‌బి జంక్షన్, మురళీనగర్ మసీదు సెంటరు, ఊర్వశి జంక్షన్ ప్రాంతాల్లో ఈ వాహనాల నిలిపివేతతో సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నా పోలీస్ అధికారులు మిన్నకుండిపోతున్నారు. భవన నిర్మాణ సామగ్రిని మోసుకొచ్చే ఇసుక లారీలు వీటిల్లో అత్యధికంగా ఉంటున్నాయి. బియ్యం లోడు లారీలు నేరుగా మురళీనగర్ ఎన్‌జీజీవోస్ కాలనీ 48 బస్ రూట్‌లో ఎక్కువగా రోడ్లపైనే నిలిపి షాపుల ఎదుట వ్యాపార కార్యకలాపాలు సాగిస్తుండటంతో 48ఎ బస్సులు తిరిగే రోడ్డు కుచించుకుపోతుంది. వాహనదారులు అపాయం అంచునే రాకపోకలు సాగిస్తున్నారు. జీవీఎంసీ అధికారులు, నగర పోలీసు యంత్రాంగం సంయుక్తంగా రహదారి నియమాలను అమలు చేయాలని ఈ ప్రాంతాల నివాసితులు కోరుతున్నారు.

విశ్వనాథం రచనల ఆవిష్కరణ



పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

మహారాణిపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): దిడ్డ విశ్వనాథం రచించిన నాలుగు పుస్తకాల ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది. ఆదివారం జిల్లా పరిషత్ జంక్షన్ వద్ద ప్రభుత్వ పెన్షన్‌దారుల సంక్షేమ భవనంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో దిడ్డ విశ్వనాథం రచించిన నాలుగు పుస్తకాలను రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్ అప్పారావు ఆవిష్కరించారు. విశ్వదర్శనం భాగం 1, 2, జ్ఞాన నేత్రం నుంచి ఉద్భవించిన ఖగోళ శాస్త్రం 1, 2 భాగాలు ఇందులో ఉన్నాయి. ఈ సమావేశంలో ఏపీ ఇండస్ట్రీస్ జాయింట్ డైరెక్టర్ ఎస్వీ గిరిధరరావు, డి. చిరంజీవిరావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

చదువులో ముందుండాలి



బాలికలకు కేక్ తినిపిస్తున్న ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): చదువులో ముందువరసలో ఉండి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు అన్నారు. సీతమ్మధారలోని పాపా హోమ్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. డిసెంబరులో పుట్టిన పిల్లలందరి పేరిట పుట్టిన రోజు వేడుకలు జరిపారు. కేక్ కట్ చేయించి వారికి తినిపించారు. వారితో సుమారు గంటపాటు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపా హోమ్ కల్పించిన ఆశ్రయాన్ని సద్వినియోగం చేసుకొని చదువు కొనసాగిస్తూ ఉన్నతస్థాయికి వెళ్లాలని హితవు పలికారు. పాపాహోమ్ ఉపాధ్యక్షుడు పి.వెంకటరావు, ఆర్టీసీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ముగిసిన క్రాస్‌కంట్రీ చాంపియన్‌షిప్ పోటీలు



విజేత చిన్నారి భవ్యకు పతకం, ధ్రువపత్రం అందజేస్తున్న అతిథులు

విశాఖపట్నం స్పోర్ట్స్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా అథ్లెటిక్స్ సంఘం నిర్వహించిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ కమ్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఆదివారం ముగిశాయి. పోర్టు స్టేడియంలో జరిగిన ఈ మీట్‌కు అథ్లెటిక్స్ ప్రతినిధి ఎంవీ.పవన్ కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు, ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఈఏరాజు, మాజీ ఒలింపియన్ ఎంవీ మాణిక్యాలు, అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు డి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావు, ఇతర ప్రతినిధులు రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు: సీనియర్ పురుషుల 10 కి.మీ. విభాగంలో ఎంఎస్‌జె.వేదవ్యాస్, వి.రమేష్, డి.వి.అభిషేక్...మహిళల 10 కి.మీ. విభాగంలో టి.వాణి, కె.దివ్యదుర్గ, వి.జ్యోతి దుర్గ స్వరూప; అండర్-20 బాలుర 8 కి.మీ.లో బి.జగదీష్, సీహెచ్.వినోద్, అల్లంగి రమేష్‌కుమార్...బాలికల 6 కి.మీలో పప్పుల హాసిని, కె.ఎల్.అనూష; అండ్-18 బాలుర 6 కి.మీ.లో యు.జెశ్వాన్, రొంగలి హర్షిత్‌కుమార్, రొంగలి కృష్ణ కౌషిక్...బాలికల 4 కి.మీ.లో జి.గాయత్రి, కె.రాగిణి, ఎం.స్పందన; అండర్-16 బాలుర 2 కి.మీ.లో జి.కృష్ణ మోహన్ దొర, అక్కిరెడ్డి లోహిత్, జె.జోసఫ్ రోవన్...బాలికల 2 కి.మీ.లో జి.గాయత్రి, కె.రాగిణి, ఎం.స్పందన; అండర్-14 బాలుర ఒక కి.మీ.లో ఎస్.ఆనంద్, టి.రాము, ఎం.మహేష్, బాలికల విభాగంలో వై.ఆద్య విజేతలుగా నిలిచారు. విజేతలు ఈ నెల 24 నుంచి కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరగనున్న రాష్ట్ర స్థాయి టోర్నీలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఎం.నారాయణరావు తెలిపారు.

అనధికార నిర్మాణాలపై జీవీఎంసీ కొరడా



అనధికార నిర్మాణాన్ని తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నగరం లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆదివారం తొలగించారు. ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్)ను ప్రకటించింది. దీంతో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో భవనాలను పరిశీలిస్తున్నారు. ఆ సమయంలో బీపీఎస్ ప్రకటించిన తేదీ తర్వాత నిర్మించిన అదనపు అంతస్థులు ఉంటే వాటిని అధికారులు కూలగొట్టేస్తున్నారు. అందులోభాగంగా జోన్-4 పరిధి 29వ వార్డు ప్రకాశరావుపేటలో అదనంగా నిర్మించిన రెండంతస్థుల భవనం శ్లాబులు, 31వ వార్డు పరిధి చాకలిపేట, గాజువాకలోని శ్రీనగర్‌లో అనధికారభవనాలను తొలగించినట్టు చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన బీపీఎస్ ప్రకారం ఆగస్టు 31లోగా నిర్మించిన భవనాలను మాత్రమే క్రమబద్ధీకరిస్తారని, తర్వాత ఎవరైనా అనధికార నిర్మాణాలు చేపడితే తొలగిస్తామని హెచ్చరించారు.

నేత్రపర్వంగా అప్పన్న నిత్య కల్యాణం



సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణం ఆదివారం నేత్రపర్వంగా సాగింది. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని, ఉభయ దేవేరులను శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం శాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. స్వామివారికి మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

రూ.13.65 కోట్లతో డైట్ ఆధునికీకరణ: ఎమ్మెల్యే గంటా

భీమునిపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అప్‌గ్రేడ్ చేయడంలో భాగంగా ఆధునికీకరణ పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన కళాశాల ఆవరణలో రూ.13.65 కోట్లతో చేపట్టనున్న భవన సముదాయం పనులకు శంకుస్థాపన చేశారు.

పోలీసు శాఖకు శాశ్వత భవనాలు

... 5వ పేజీ తరువాయి

కళాశాలకు వెళ్లే మార్గం (ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురు రోడ్డు)లో ఉన్న ఎస్పీ బంగ్లాను సీనియర్ పోలీస్ ఆఫీసర్ల రీసెర్చి అండ్ ట్రైనింగ్‌కు అప్పగించారు. ప్రస్తుతం ఇక్కడ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కైలాసగిరిలోని ఆర్మ్‌డ్ రిజర్వు మైదానం, సిబ్బంది క్వార్టర్స్ ఇతర భవనాలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ సైబర్ సెక్యూరిటీ విభాగానికి కేటాయించారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో విశాలమైన మైదానం, క్వార్టర్స్ ఈ విభాగానికి కేటా యించారు. ఇదే ప్రాంతంలో గల ఎస్పీ అతిథి గృహాన్ని డీజీపీ రీజనల్ ఆపరేషనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు కేటాయించారు. ఆ భవనాలకు మరమ్మతులు చేయించి కొత్త విభాగాలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటుచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పారిశుధ్యం నిర్వహణపై దృష్టి

... 5వ పేజీ తరువాయి

గుర్తించారు. దీనిపై అధికారులతో మాట్లాడి కారణాలు తెలుసుకోవాలని నిర్ణయించినట్టు తెలిసింది.

కార్మికులతో మాటామంతీ

ఈ సందర్భంగా కమిషనర్ పారిశుధ్య కార్మికుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. రాత్రి సమయంలో పారిశుధ్య నిర్వహణపనులు, నగర పరిశుభ్రత, కాలుష్య నియంత్రణ, ప్రజల ఆరోగ్యం, నగర సుందరీకరణ వంటి కీలకమైన బాధ్యతలను కార్మికులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. అందరూ బాధ్యతతో పనిచేసి నగరానికి ప్రత్యేకగుర్తింపు తీసుకురావాలని కోరారు. వాణిజ్య ప్రాంతాల్లో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, సమయానికి వ్యర్థాలను తొలగించడం అత్యంత ముఖ్యమన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుకవైపు ఉన్న ప్యాకేజీ-15 ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ఏర్పాటుచేసిన దుకాణాన్ని తొలగించాలని, లేదంటే ప్రతీ దుకాణానికి రూ.పదివేలు జరిమానా విధించాలని పారిశుధ్య నిర్వహణ సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. రాత్రిపూట పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించాల్సిన శానిటరీ సూపర్‌వైజర్-2 ఫీల్డ్‌లో లేకపోవడంతో అతడి పనితీరుపై ఫోన్‌లో ప్రజారోగ్యవిభాగం అధికారుల నుంచి సమాచారం సేకరించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

చిన్నారులకు హెల్త్‌కార్డులు

... 5వ పేజీ తరువాయి

పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న 2,26,799 మంది చిన్నారులకు ఆరోగ్య సమాచారంతో కూడిన కార్డులను అందించింది. వీరిలో ఆరునుంచి ఐదేళ్లలోపు వయసు కలిగిన అంగన్‌వాడీ కేంద్రాల్లోని 90,152 మంది చిన్నారులు, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న 62,569 మంది, ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 74,230 మంది విద్యార్థులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఆరు నెలల నుంచి ఐదేళ్లలోపు పదివేల మంది, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 16 వేల మంది, ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 20 వేల మందికి కొత్త కార్డులను అందించారు. మొత్తంగా జిల్లాలో సుమారు 2.27 లక్షల మందికి పంపిణీ చేశారు.

పరీక్షల నిర్వహణ ఇలా..

రాష్ట్రీయ బాలస్వాస్థ్య ప్రోగ్రామ్ (ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా చిన్నారులకు ప్రభుత్వం ఏటా రెండుసార్లు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహిస్తోంది. మొదటి దశలో ఏఎన్ఎం, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్ఎహెచ్‌పీ) పాఠశాలలకు స్క్రీనింగ్ చేస్తారు. సమస్యలు గుర్తిస్తే రెండో దశ స్క్రీనింగ్ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళతారు. అక్కడ వైద్యుడు పరీక్షించి మందులు ఇస్తారు. అక్కడ పరిష్కరించలేని సమస్యలను గుర్తిస్తే డిస్ట్రిక్ ఎర్లీ ఇంట్రివెన్షన్ సెంటర్, బోధనాస్పత్రులకు తరలిస్తారు. అందుకు అవసరమైన ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఈ బాధ్యత స్థానిక ఆరోగ్యశాఖ సిబ్బంది చూసుకుంటారు. అవసరమైతే సర్జరీలు చేస్తారు. కొందరు చిన్నారుల్లో గ్రహణం మొర్రి, పుట్టుకతో వినికిడి సమస్య, మాట్లాడలేకపోవడం వంటి ఇబ్బందులను గుర్తిస్తే వైద్య సేవలు అందిస్తారు.

హెల్త్ కార్డుల్లో సమాచారం

చిన్నారులకు అందించిన హెల్త్ కార్డు ‘బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష’ పేరుతో ఉంటుంది. వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత విద్యార్థికి సంబంధించిన ఆరోగ్య సమాచారాన్ని పొందుపరుస్తారు. ఈ హెల్త్ కార్డు (బుక్)లో చిన్నారి ఎత్తు, బరువుతోపాటు మరో ఏడు రకాల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలుంటాయి. విద్యార్థి వయసు, చదువు, స్కూల్/అంగన్‌వాడీ కేంద్రం, తల్లిదండ్రుల పేర్లు, చిరునామాతో కూడిన వివరాలు ఉంటాయి. ఈ స్క్రీనింగ్ ప్రక్రియలో వ్యాధులు (డిసీజెస్), శరీర అభివృద్ధిలో ఆలస్యం (డెవలప్‌మెంట్ డిలేస్), వైకల్యం (డిఫార్మిటీస్), డెఫిషియెన్సీ(లోపాలు) గుర్తిస్తారు. సమస్యలను తల్లిదండ్రులు ఆలస్యంగా గుర్తిస్తే మెరుగైన వైద్య సేవలు సాధ్యం కాదని ఆర్‌బీఎస్‌కే కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.హారిక తెలిపారు. వాటిని ముందుగా గుర్తించేందుకు వీలుగా ప్రభుత్వం స్క్రీనింగ్ చేయిస్తోందన్నారు.


పూడ్చిన గోతులు

గోతులు పూడ్చివేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ పరిధిలోని 16వ వార్డులో ఆటోమోటివ్ జంక్షన్ నుంచి హెచ్‌బీకాలనీ జంక్షన్ వరకు అడుగడుగునా గోతులే దర్శనమిచ్చేవి. ఈ సమస్యపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన కథనానికి కార్పొరేటర్ మొల్లి లక్ష్మి స్పందించారు. పూర్తి స్థాయిలో రోడ్లను నిర్మించకపోయినా వాహనచోదకులకు ఇబ్బంది లేకుండా గోతులను పూడ్చేసి, తారు వేశారు. చాలా కాలం నుంచి ఎదుర్కొంటున్న తమ సమస్యను ప్రచురించి, పరిష్కారం చూపినందుకు ఆంధ్రజ్యోతికి వాహనచోదకులు కృతజ్ఞతలు తెలిపారు.

జంతు ప్రదర్శన శాలకు పోటెత్తిన సందర్శకులు


పులల మోటు వద్ద సందర్శకులు

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జూపార్కుకు సందర్శకులు ఆదివారం పోటెత్తారు. కార్తీక మాసం ముగిసినప్పటికీ వన భోజనాల సందడి తగ్గలేదు. 8,781 మంది సందర్శించినట్లు క్యూరేటర్ మంగమ్మ తెలిపారు. ప్రవేశ రుసుము ద్వారా వారి నుంచి సుమారు రూ.6,41,670 ఆదాయం సమకూరినట్లు చెప్పారు. కంబాల కొండ నేచర్ పార్కుకు కూడా సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చారు.ఎక్కువగా కుల సంఘాల వారు కుటుంబ సమేతంగా విచ్చేశారు.

సినిమా గైడ్

- **ఆంధ్రా కింగ్ తాలూకా** : శరత్, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం),
- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలనీ** : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ),
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **ది గర్ల్ ఫ్రెండ్** : శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 36, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు)46, గుత్తి/రవి వంకాయలు 42, బెండకాయలు 58, పచ్చిమిర్చి 40, బజ్జి పకోడి మిర్చి 58, కాకరకాయలు 48, బీరకాయలు 46, ఆనపకాయ 24, కాలీఫ్లవర్28, క్యాబేజి 20, క్యారెట్ 40, దొండకాయలు 32, బంగాళ దుంపలు 17, కాప్సికమ్ 64, అరటికాయ (పె) 7,మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 60, బరబాటి 42, పోటల్స్ 50, ముల్లంగి30, నిమ్మకాయలు (కిలో) 40, బద్ద చిక్కుడు 40, దోసకాయలు 22, పొటల్స్ 54, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 35, బీట్‌రూట్ 44, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 22, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద దుంప 50, దేముడు చిక్కుడు 60, పచ్చ బటానీ 90, గోరుచిక్కుడు 50, కూర పెండలం 38, పనసపొట్టు 200, కొండ ఉసిరి 70, కరివేపాకు (కిలో) 66, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 80, కర్రపెండలం 32, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	640
విజయనగరం	644
శ్రీకాకుళం	644

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	125
లైవ్ ధర	145
విత్ స్కిన్	260
స్కిన్‌లెస్	270

ఆర్గానిక్ మేళాకు విశేష స్పందన


ఆర్గానిక్ మేళాకు పోటెత్తిన నగర ప్రజలు

మద్దిలపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఆర్గానిక్ మేళాకు ఆదివారం విశేషస్పందన లభించింది. మేళా చివరి రోజు కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు నగర ప్రజలు భారీగా తరలివచ్చారు. కొనుగోలుదార్లతో మేళా ప్రాంగణం కిక్కిరిసింది. నిత్యం రసాయన ఎరువులతో పండించిన ఆహారం తీసుకునే ప్రజలు ఆర్గానిక్ ఉత్పత్తుల కొనుగోలుకు ఆసక్తి చూపించారు. రసాయనాలు వినియోగించకుండా పండించిన ప్రకృతి పంటలు తీసుకునేందుకు స్టాల్స్ ముందు బారులు తీరారు.దీంతో ఆర్గానిక్ ఉత్పత్తులు భారీగా అమ్ముడయ్యాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రకృతి రైతులు ప్రదర్శించిన ఉత్పత్తులు ఆకర్షణగా నిలిచాయి. ఈ నెల 4 నుంచి 7 వరకు నిర్వహించిన మేళాకు వినియోగదారులు పెద్దఎత్తున పాల్గొని భారీగా విజయవంతం చేశారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి కుమారస్వామి, వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, హలో వైజాగ్, టెర్రస్‌గార్డెన్ గ్రూప్‌లు, గ్రీన్ క్లైమేట్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సివిల్స్ శిక్షణ అర్హత పరీక్షకు 279 మంది హాజరు


అర్హత పరీక్షకు హాజరైన అభ్యర్థులు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని సర్దార్ గౌతు లచ్చన్న ఏపీ బీసీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్ అభ్యర్థుల ఉచిత శిక్షణకు ఆదివారం అర్హత పరీక్ష నిర్వహించారు. దీనికి 279 మంది హాజరయ్యారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి 349 మంది దరఖాస్తు చేసుకున్నారు. బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ కె.రాజేశ్వరి పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.

రాజకీయాలకు కులం రంగు పులమవద్దు

- అందరి ఓట్లతో అన్ని పదవులు గెలిచాను
- కాపుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలకు కులం రంగు పులమరాదని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. కాపు యువసేన అధ్యక్షుడు సేనాపతి వెంకటేశ ఆధ్వర్యంలో ముడసర్లోవ పార్కులో ఆదివారం ఏర్పాటు చేసిన కాపుల ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కులం తల్లి లాంటిదన్నారు. ఎవరైనా తన కులం పేరు చెప్పుకోవడానికి భయపడకూడదని, ధైర్యంగా చెప్పుకోగలగాలన్నారు. రాజకీయాల్లోకి వచ్చాక అన్నికులాల మద్దతుతో తాను ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీగా ఎంపికయ్యానని పేర్కొన్నారు. కానీ తన కులం కార్డు వల్లే మంత్రి పదవి తనను వరించిందన్నారు. అవసరమైనప్పుడు కుల సంఘాలను ఆదుకొని తగిన సహకారం అందించాలన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాలవలస యశస్విని, శివ శంకర్ మాట్లాడుతూ కాపులంతా ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు.పార్టీలకు అతీతంగా ఈ ఆత్మీయ సమావేశాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన వెంకటేశ్‌ను అందరూ అభినందించారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, కొండా రాజీవ్‌గాంధీ, ఆకుల అప్పలసూరి, కంచర్ల సందీప్, గంట్ల శ్రీనుబాబు, పెద్దింటి ఉషశ్రీ, మజ్జి దేవిశ్రీ, ఏడువాక సన్యాసిరావు, అన్నం తిరుపతిరావు, డాక్టర్ నరాగరాజు, పలక శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



స్పిరిట్ రన్‌లో పాల్గొన్న నేవీ ఉద్యోగులు, బీజేపీ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

ఉత్సాహంగా వలంటరీ స్పిరిట్ రన్

బీచ్ రోడ్డు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సాగర తీరంలో ఆదివారం ఉదయం వలంటరీ స్పిరిట్ రన్ ఉత్సాహంగా సాగింది. పార్కు హోటల్ కూడలి వద్ద నుంచి కాళికామాత దేవాలయం వరకు నిర్వహించిన ఈ పరుగులో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు, నేవీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ రన్ 5 కి.మీ. విభాగాల్లో కొనసాగింది. బీజేపీ నగర మాజీ అధ్యక్షుడు రవీంద్ర మాట్లాడుతూ క్రీడలతో ఒత్తిడి దూరమై, మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం సొంతమవుతాయన్నారు. నిత్యం విధినిర్వహణలో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులంతా ఆసక్తి ఉన్న క్రీడాంశంలో సాధన చేయాలని సూచించారు.

అనంతరం ప్రతిభ కనబరిచినవారికి నిర్వాహకులు అవార్డులు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యోబా ఫౌండేషన్ యూత్ ఆఫ్ భారత్ వ్యవస్థాపకుడు రంగరాజు, పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కూటమి అధికారంలోకి రావడంతో 300 కి.మీ. నడక

జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు లక్ష్మీ రమణికి ఎమ్మెల్యే వెలగపూడి సాదర స్వాగతం


ద్వారకా తిరుమల నుంచి నడిచి విశాఖ వచ్చిన లక్ష్మీరమణిని అభినందిస్తున్న వెలగపూడి

ఎంవీపీకాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వైకాపా ప్రభుత్వ దుష్ట పరిపాలన నుంచి విముక్తి లభించి, కూటమి అధికారంలోకి వస్తే ద్వారకా తిరుమల నుంచి సింహాచలం వరకూ కాలినడకన వస్తానని మొక్కుకున్న జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి, ఆమె కుమారుడు సంజీవ్ చౌదరిలకు ఆదివారం ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సాదర స్వాగతం పలికారు. పదిహేను రోజుల క్రితం ద్వారకాతిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని బయలుదేరి, శనివారం విశాఖ చేరుకున్నారు. భగవంతుడి దయ వల్ల దుష్టపరిపాలన అంతమై మహిళల మేలు కోరే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని రమణి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడుపై అభిమానంతో ఒక మహిళ అయినప్పటికీ మూడు వందల కిలోమీటర్ల దూరం కాలినడకన వచ్చిన రమణి అభినందనీయురాలని వెలగపూడి అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోతనరెడ్డి, బాపిరాజు, బుగత సత్యనారాయణ, మోహనరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వెంకోజీపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ పరిధిలోని 15వ వార్డు కొత్త వెంకోజీపాలెం భూలోకమాత ఆలయం వద్ద వార్డు టీడీపీ అధ్యక్షుడు మళ్ల రవికుమార్, ఇతర నాయకులు, జేడీఎస్ హాస్పిటల్(ఏఎంజీ) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక వైద్యులతో అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), నేత్ర, దంత పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు రాయితీ కల్పిస్తూ కార్డులిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది బుగత సత్యనారాయణ, టీడీపీ నాయకులు బోర ధనరెడ్డి, కె.మహేష్, యువత ఉపాధ్యక్షుడు ఆర్. నారాయణ పాల్గొన్నారు.

283 మందికి వైద్య పరీక్షలు

ఆరిలోవ : జీవీఎంసీ పరిధికి చెందిన 11వ వార్డులో టీడీపీ 11వ వార్డు ఇన్‌చార్జి రాగతి అచ్యుతరావు అధ్యక్షతన కేటరింగ్‌రాజు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచన మేరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ముస్తాపా కాలనీలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి సుమారు 283 మంది వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఉచితంగా మందులు, ప్రొటీన్ డబ్బాలు అందించారు. శిబిరంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు మాట్లాడుతూ ఈ వార్డులో మరిన్ని ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించాలని ఆయన క్యాటరింగ్ రాజును కోరారు. 11వ వార్డు అధ్యక్షుడు రాజారావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, స్థానిక నాయకులు సహకరించారు.

విమానయానరంగం సమస్య పరిష్కారంలో కేంద్ర మంత్రి విఫలం : వైసీపీ నేత గుడివాడ

మద్దిలపాలెం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): తీవ్ర సంక్షోభంలో ఉన్న విమానయానరంగం సమస్య పరిష్కరించడంలో ఆ శాఖ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు విఫలమయ్యారని అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ అమలు చేయడం వల్ల తలెత్తిన ఇబ్బందులు గుర్తించడంలో పౌరవిమానయాన శాఖ విఫలమైందన్నారు. దీనివల్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇండిగో విమానాల రద్దుతో దేశంలో తెలుగువారి పరువు, ప్రపంచంలో దేశం పరువు మంటగలిసిపోయాయన్నారు. ఉత్తరాంధ్ర నుంచి కేంద్రమంత్రిగా రామ్మోహన్‌నాయుడు ఎంపికైనప్పుడు చాలా సంతోషించామని, కానీ 18 నెలల్లో ఆ శాఖలో చూడని పరిస్థితులు ఇప్పుడు చూడాల్సి వచ్చిందన్నారు. విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటే టీడీపీ నేతలు లోకేశ్ పర్యవేక్షిస్తున్నారని చెప్పడంతో ఆ పార్టీ తీరును జాతీయ మీడియా ఎండగట్టిందని చెప్పారు.

రెయిన్‌బో చిల్డ్రన్ ఆస్పత్రిలో అత్యవసర సేవలు

- 24/7 ఎమర్జెన్సీ, ఓపీడీ సెంటర్‌ను ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి



కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ శంఖబ్రత బాగ్చి

సిరిపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సిరిపురంలోని రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో 24/7 అత్యవసర సేవలందించేందుకు ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ, ఓపీడీ కౌంటర్‌ను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వచ్చే అన్ని రకాల వ్యాధులకు అధునాతన వైద్యం అందించేలా రెయిన్‌బో ఆస్పత్రి నిర్వాహకులు ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. పిల్లలు బాగుంటేనే, కుటుంబాల్లో ఆనందం ఉంటుందన్నారు. తల్లీ బిడ్డల ఆరోగ్య సంరక్షణలో వైద్యుల పాత్ర ఎంతో ఉంటుందని తెలిపారు.పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండాలన్న తపన ప్రతి తల్లిదండ్రుల్లోనూ కనిపిస్తుందని, వారి మన్ననలు పొందేలా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సేవలు అందించాలని సూచించారు. సీనియర్ కన్సల్టెంట్ పిడియాట్రిషియన్ డాక్టర్ రజనీ ముఖర్జీ మాట్లాడుతూ పిల్లలకు అత్యవసర వైద్యం అందించి, వారి ప్రాణాలకు రక్షణగా నిలిచేందుకు ఆస్పత్రిలో అత్యవసర సేవల కేంద్రం ప్రారంభించామన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు ఓపీడీ సేవలు కొనసాగుతాయని డాక్టర్ శాశ్వత్ మహంతి తెలిపారు. అనంతరం కమిషనర్‌ను ఆస్పత్రి నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చుప్పన రాగసుధ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ-బెంగళూరు మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ-బెంగళూరు మధ్య ఒక ట్రిప్పు (రానుపోను) ప్రత్యేక రైలు నడుపుతున్నామని రైల్వే అధికారులు తెలిపారు. 08501 నంబరు గల రైలు ఈ నెల 8న మధ్యాహ్నం 3.20 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12.45 గంటలకు బెంగళూరు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08502 నంబరు గల రైలు ఈనెల 9న మధ్యాహ్నం 3.50 గంటలకు బెంగళూరులో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1.30 గంటలకు విశాఖ చేరుతుంది.

యాదవుల అభ్యున్నతికి కృషి

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


ఎమ్మెల్యే వంశీకృష్ణను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

మద్దిలపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): యాదవుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శివాజీపార్కులో ఆదివారం నిర్వహించిన శ్రీకృష్ణ సేవాసంఘం వన సమారాధనలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాదవులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేలా సంఘ నాయకులు పనిచేయాలన్నారు. యాదవుల్లో తారతమ్యాలు లేకుండా ఒకేతాటిపై పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని సూచించారు. యాదవులకు తన వైపు నుంచి ఎప్పుడూ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఆనందం ఇవ్వడంతో పాటు విద్యార్థులలో జ్ఞాపక శక్తిని పెంచుతాయని గ్రాస్ రూట్ విశాఖ జోన్ కన్వీనర్ సుస్మిత అన్నారు. ఆదివారం విశాఖ వ్యాలీ స్కూలు మైదానంలో ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన టోర్నీకి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో ఆరు జట్లు పాల్గొన్నాయని తెలిపారు. స్కూల్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ప్రతీ ఆదివారం ఈలీగ్ టోర్నమెంట్ జరుగుతుందన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం


ఎంవీపీ కాలనీలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎంవీపీ కాలనీలోని ఐఐఎం ఆడిటోరియంలో జేఎన్టీయూ కాకినాడలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ వైస్‌చాన్సలర్‌లు డాక్టర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్, డాక్టర్ వీవీ సుబ్బారావు పాల్గొన్నారు. 1965, 1975, 1980 బ్యాచ్‌ల విద్యార్థులు తమ కుటుంబాలతో హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పలు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించుకుని ఆనందంగా గడిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ఉదయ్ భాస్కర్, ఈపీడీసీఎల్ డైరక్టర్ టి.వనజా ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

ప్రపంచ విలువిద్య పోటీల్లో గణేష్ మణిరత్నంకు స్వర్ణం



విశాఖపట్నం స్పోర్ట్స్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇండోర్ వరల్డ్ అర్చరీ సిరీస్ టోర్నీలో విశాఖకు చెందిన తిరుమూరు గణేష్ మణిరత్నం స్వర్ణ పతకం సాధించాడు. చైనీస్ తైపీలో జరిగిన ఈ టోర్నీలో అండర్-21 పురుషుల కాంపౌండ్ ఈవెంట్‌లో భారత్ నుంచి ప్రాతినిధ్యం వహించిన గణేష్ మణిరత్నం అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా అర్చరీ సంఘం అధ్యక్షుడు పి.సూర్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్, ఇతర ప్రతినిధులు, సీనియర్ అర్చర్లు, కోచ్‌లు అభినందనలు తెలిపారు.

ట్రాఫిక్ బారికేడ్ల వితరణ



ట్రాఫిక్ బారికేడ్లను అందుకున్న పోలీసు అధికారులు

సీతంపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కొత్తగా రూపొందించిన ట్రాఫిక్ బారికేడ్లను ద్వారకానగర్‌లోని మాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి నగర ట్రాఫిక్ పోలీసులకు ఆదివారం అందజేసింది. ఆసుపత్రి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ కె.ప్రవీణ్‌కుమార్‌కు ఆసుపత్రి సీనియర్ జనరల్ ఆప్తమాలజిస్టు డాక్టర్ శ్రీనివాసరావు వీటిని అప్పగించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ ఎన్.వాసుదేవ్, తూర్పు ట్రాఫిక్ సర్కిల్ 1 ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీను, విశ్రాంత ఆర్ఎంఎస్ సి.బాబూరావు రెడ్డి పాల్గొన్నారు.

14వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా గొంప ధర్మారావు



సీతమ్మధార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 14వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా గొంప ధర్మారావు మరోసారి నియమితులయ్యారు. ఎంపీ శ్రీభరత్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీకి కొన్నేళ్లుగా సేవలు అందిస్తున్నానని, పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు.

మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌కు అదనపు సొబగులు

మురళీనగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మురళీనగర్ వాకర్స్‌క్లబ్‌కు ఆధునిక హంగులు సమకూరుస్తున్నారు. పార్కులో వాకింగ్ ట్రాక్ ఆధునికీకరణతో పాటు, పిల్లల ఆటపరికరాల మరమ్మతు, ప్రహరీ నిర్మాణ పనులు పూర్తి చేశారు. మొక్కల పెంపకం, నిర్వహణకు నీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. కళావేదిక వద్ద అదనపు షెల్టరు నిర్మించి వాకర్స్ క్లబ్ కొత్త నేమ్ బోర్డును అమర్చారు. పార్కు అభివృద్ధికి జీవీఎంసీ మంజూరు చేసిన నిధులతో పాటు వాకర్స్ ఫండ్‌తో అదనపు వసతులు అందుబాటులోకి తెచ్చినట్లు క్లబ్ అధ్యక్షుడు ఎస్.భానుప్రకాష్ తెలిపారు. పార్కులో ప్రతి నెలా నిర్వహించే ఉచితవైద్య శిబిరంతో పాటు, ప్రత్యేక సందర్భాల్లో సభ్యులు సమావేశమయ్యే వేదికకు అదనపు హంగులు తీర్చిదిద్దారు. లైబ్రరీలో మరిన్ని పుస్తకాలు, దినపత్రికల్ని అందుబాటులోకి తీసుకొచ్చామని క్లబ్ కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.

ఓపెన్ టాప్ బస్ పరుగులు



బీచ్‌రోడ్డులో వెళ్తున్న ఓపెన్‌టాప్ బస్సు

సాగర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ, జీవీఎంసీ స్మార్ట్ సిటీ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఓపెన్ టాప్ బస్సు ఆదివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఈ బస్సు సందర్శకులకు ఆహ్లాదం అందిస్తుండడంతో పాటు బీచ్ రోడ్డులో ప్రయాణించే వారికి కనువిందు చేస్తోంది.ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుస్తున్న ఈ బస్సు 11 స్టాప్‌ల్లో ఆగుతుంది. పెద్దలకు రూ. 263, పిల్లలకు రూ. 105 చార్జీ వసూలు చేస్తున్నారు. సర్వీసులు ఉదయం 9 గంటలకు ప్రారంభమై సాయంత్రం 7 గంటల వరకు అందు బాటులో ఉంటాయి. ఒక్కసారి టికెట్ తీసుకుంటే ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సులో ఎన్నిసార్లు అయినా తిరగవచ్చు.

మురుగునీటితో ఇబ్బందులు



టీపీటీ కాలనీ రోడ్డులో పొంగిపొర్లుతున్న మురుగు నీరు

సీతమ్మధార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖ 24వ వార్డు సీతమ్మధార టీపీటీ కాలనీలో గల బృందావన పార్కు పక్క రోడ్డులో యూజీడీ నుంచి మురుగునీరు పొంగిపొర్లుతోంది. ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లడంతో పాటు మురుగు నీరు రోడ్డుపైనే పారుతోంది. దీంతో అటుగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. రోడ్డుకు రెండువైపులా పెద్ద ఎత్తున మురుగునీరు పారుతోంది.

నేడు కొండగుడి మేరీమాత ఉత్సవం

» పాతపోస్టాఫీస్ కూడలి నుంచి కొండగుడి వరకు ట్రాఫిక్ ఆంక్షలు » పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం » ఆర్టీసీ ప్రత్యేక బస్సులు » విస్తృత పోలీసు బందోబస్తు

జ్ఞానాపురం/మహారాణిపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విశాఖలో క్రైస్తవుల పుణ్యక్షేత్రమైన కొండగుడి అమలోద్భవి మాత (మేరీమాత)ను కులమతాలకు అతీతంగా భక్తులు దర్శించుకుంటారు. పుణ్యక్షేత్రంగా వెలుగొందుతూ, రోజ్ హిల్స్‌గా పిలిచే ఈ కొండగుడి ఉత్సవాలను నవంబరు 29 నుంచి ప్రారంభించారు. సోమవారం ప్రధానోత్సవం వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు పూర్తి చేశారు. ఉదయం, సాయంత్రం జపమాల, దివ్యబలిపూజ, నవదిన ప్రార్థనలు జరుపుతారు. మేరీ మాతపై అపారమైన నమ్మకంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి కొండగుడికి చేరుకుని మొక్కులు తీర్చుకుని తలనీలాలు సమర్పిస్తారు. 157 ఏళ్ల ఘన చరిత్ర గల ఈ కొండను 1850 ప్రాంతంలో జడ్జిగా పనిచేసిన ఆంగ్లేయుడు రోజ్ నివసించేందుకు వీలుగా భవంతిని నిర్మించారు. ఆయన నుంచి 1867లో బిషప్ జాన్ మేరి టిస్కో కొనుగోలు చేసి 1876లో ప్రార్థనాలయంగా మార్చారు. క్రమేణా భక్తుల రాకతో 19వ శతాబ్దం నాటికి పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతూ లార్డుమాత గుహ, యేసేపు ప్రార్థన మందిరం వంటివి నిర్మించారు. 1904లో పెద్ద మందిరాన్ని నిర్మించారు. నడకదారి ఉన్న కొండకు 1973లో రహదారి సౌకర్యం కల్పించారు. ఏటా డిసెంబరు 8న నిర్వహించే తేరు ఉత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తారు. క్రైస్తవులు పెద్దసంఖ్యలో ఇందులో పాల్గొంటారు. ఈ ఉత్సవంలో ప్రస్తుతం మేరీమాత స్వరూపాన్ని భక్తులు మోస్తుండగా, ప్రారంభంలో పడవ ఆకారంలో తేరును ఊరేగించేవారు.

ప్రధాన ఉత్సవం నేడే

కొండగుడిపై ప్రధాన ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. పాతపోస్టాఫీస్ కూడలి సెయింట్ ఆలోషియస్ పాఠశాల నుంచి కొండగుడి రహదారి, ప్రార్థనామందిరం, లార్డుమాత గుహలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. నవదిన ప్రార్థనల కోసం ప్రత్యేక షెడ్లు నిర్మించారు. మేరీమాతకు భక్తులు సమర్పించిన ఆభరణాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. మేరీమాత చరిత్ర, కొండ విశిష్టతను తెలిపే పుస్తకాలు విక్రయిస్తున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. పోలీసులు పాత పోస్టాఫీస్ కూడలి వద్ద ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. తేరు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు అమలోద్భవి మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ కొండాల జోసెఫ్ తెలిపారు. పాతపోస్టాఫీస్ కూడలి సెయింట్ ఆలోషియస్ పాఠశాల నుంచి కొండగుడి వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర సాగే ఈ ఉత్సవంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు.



కొండగుడి ప్రార్థన మందిరం

'శంబాల' అందరినీ అలరిస్తుంది

సినీనటుడు ఆది సాయికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న హీరో ఆది

అక్కయ్యపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శంబాల చిత్ర యూనిట్ ఆదివారం వైజాగ్‌లో సందడి చేసింది. హీరోహీరోయిన్లు ఆది సాయికుమార్, అర్చన, నటులు ఇంద్రనీల్, లక్ష్మణ్‌లు డైమండ్ పార్కు సమీపంలోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ ఈ నెల 25న దేశవ్యాప్తంగా తెలుగు, హిందీ భాషల్లో విడుదలవుతున్న ఈ సినిమా ప్రతి ఒక్కరినీ అలరిస్తుందన్నారు. ప్రతిసారి తనను వైజాగ్ వాసులు ఎంతో ఆదరిస్తున్నారని, తన తాతది విజయనగరమని, అమ్మమ్మది శ్రీకాకుళం అని, తాను శ్రీకాకుళంలోనే జన్మించానని పేర్కొన్నారు. తాను వైజాగ్‌లో స్టార్ మేకర్ సత్యానంద్ దగ్గర సినిమాకి సంబంధించిన కోర్స్‌లో శిక్షణ పొందానని తెలిపారు. తన అభిమానుల కోసం త్వరలో మంచి ప్రేమ కథాచిత్రంలో నటించనున్నట్లు వెల్లడించారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో వేద సభ



వేద సభలో పాల్గొన్న పండితులు, అర్చకులు, అధికారులు

మహారాణిపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో వేద సభ, అర్చక సదస్సు ఆదివారం ఘనంగా జరిగింది. వన్‌టౌన్ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం సదస్సు నిర్వహించారు. 30 మంది వేద పండితులు, 30 మంది అర్చకులతో ముష్టి భీమ శంకర శాస్త్రి, ముష్టి వెంకటేశ్వర ఘనాపాఠి, కోట పంచముఖి శర్మ, ప్రధాన అర్చకులు కొడమంచిలి శ్రీనివాస శర్మ, ముఖ్య అర్చకుడు బి.ఎస్.ఎస్.భట్టర్, అర్చకుడు మణికంఠ తదితరులు పాల్గొని చతుర్వేదాల విశిష్టత వైఖానస, స్మార్తం, శైవాగమం, పంచరాత్రం ఆగమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ అధికారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ఘంటసాల పాటలు అజరామరం



ఘంటసాల గీతాలు ఆలపిస్తున్న గాయనీగాయకులు

డాబాగార్డెన్స్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఘంటసాల పాడిన పాటలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని పారిశ్రామికవేత్త చెరువు రామకోటయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో అమర గాయకులు ఘంటసాల 103వ జయంతి సందర్భంగా కళాంజలి, న్యూ రోషన్ లాల్ ఆర్కెస్ట్రా సంయుక్త ఆధ్వర్యంలో 'కొండగాలి తిరిగింది' శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ కందుల నాగరాజు, బీజేపీ నాయకురాలు కె.సుహాసినీ ఆనంద్, విశాఖ సకల కళాకారుల గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, రాజేంద్రప్రసాద్, ఆడారి కిషోర్‌కుమార్, గంట్ల శ్రీనుబాబు, శ్రీరంగం పద్మినితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల తెలుగువారు కావడం మనందరి అదృష్టమన్నారు. వివిధ రంగాల ప్రముఖులు మాట్లాడుతూ ఘంటసాల గొంతు నుంచి వచ్చిన పాటలు వింటే మనసు పులకిస్తుందన్నారు. తదుపరి గాయనీ గాయకులు రాజేంద్రప్రసాద్, మంగవేణి, రంజిత, కేఎస్ ప్రకాష్, శ్రీయ, రామ్ నరసింహం, సుజాత, సుహాసిని ఆలపించిన కొండగాలితిరిగింది... రావే..అమ్మమ్మమ్మ తెలిసిందిలా...కలనైనా నీ తలపే వంటి గీతాలు ప్రేక్షకులను అలరించాయి.

మానవ హక్కులతోనే దోపిడీకి చెక్

» ఆచార్య బాలమోహన్ దాస్



సమావేశంలో మాట్లాడుతున్న బాలమోహన్ దాస్

సీతమ్మధార, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): హక్కులు మనిషి పుట్టకతోనే వస్తాయని, వాటిని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆచార్య బాల మోహన్ దాస్ అన్నారు. దోపిడీల నివారణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు మావన హక్కులు అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినం పురస్కరించుకొని బుల్లయ్య కళాశాల గాంధీ సెంటర్‌లో బీవీ ఫౌండేషన్ అండ్ హార్మోనీ, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా విచ్చేసిన ఆచార్య వి.బాలమోహన్ దాస్, ఆచార్య కె.రవి, ఏయూ ఆచార్యులు డాక్టర్ ప్రియాంకలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వ్యక్తిగత వికాసానికి సమాజ ప్రగతికి, ప్రపంచ శాంతికి మానవ హక్కుల అవసరం ఎంతో ఉందన్నారు. హక్కులు ఎవరి భిక్ష కాదని, వాటిని చైతన్యంతో సాధించుకోవాలని, అందుకు యువత అవగాహన పెంచుకోవాలని సూచించారు. అవినీతి, గూండాయిజం, పేదరికం, మూఢాచారాలు, నిరక్షరాస్యత, కుల వివక్షలు మానవ హక్కులను కాల రాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీవీ ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మని అండ్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థ చైర్మన్ నరవ ప్రకాశరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరుణ, బ్రహ్మకుమారి రామేశ్వరి, ఇందిరా ప్రియదర్శిని, శివాజీ, బంగార్రాజు, డాక్టర్ బాబ్జి, నరేష్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

విశ్వనాథం రచనల ఆవిష్కరణ



పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

మహారాణిపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): దిడ్డ విశ్వనాథం రచించిన నాలుగు పుస్తకాల ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది. ఆదివారం జిల్లా పరిషత్ జంక్షన్ వద్ద ప్రభుత్వ పెన్షన్‌దారుల సంక్షేమ భవనంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో దిడ్డ విశ్వనాథం రచించిన నాలుగు పుస్తకాలను రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్ అప్పారావు ఆవిష్కరించారు. విశ్వదర్శనం భాగం 1, 2, జ్ఞాన నేత్రం నుంచి ఉద్భవించిన ఖగోళ శాస్త్రం 1, 2 భాగాలు ఇందులో ఉన్నాయి. ఈ సమావేశంలో ఏపీ ఇండస్ట్రీస్ జాయింట్ డైరెక్టర్ ఎస్వీ గిరిధరరావు, డి. చిరంజీవిరావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

చదువులో ముందుండాలి



బాలికలకు కేక్ తినిపిస్తున్న ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): చదువులో ముందువరసలో ఉండి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు అన్నారు. సీతమ్మధారలోని పాపా హోమ్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. డిసెంబరులో పుట్టిన పిల్లలందరి పేరిట పుట్టిన రోజు వేడుకలు జరిపారు. కేక్ కట్ చేయించి వారికి తినిపించారు. వారితో సుమారు గంటపాటు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపా హోమ్ కల్పించిన ఆశ్రయాన్ని సద్వినియోగం చేసుకొని చదువు కొనసాగిస్తూ ఉన్నతస్థాయికి వెళ్లాలని హితవు పలికారు. పాపాహోమ్ ఉపాధ్యక్షుడు పి.వెంకటరావు, ఆర్టీసీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మురళీనగర్ రోడ్డులో లారీల తిష్ఠ



మురళీనగర్‌లో రోడ్డుపైనే నిలిపిన లారీలు

మురళీనగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఉత్తర నియోజకవర్గ ప్రాంతాల్లో నిషిద్ధ సమయాల్లో లారీ, భారీ సరుకు రవాణా వాహనాలు యథేచ్ఛగా తిరుగాడుతున్నాయి. రద్దీ సమయాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం వేళల్లో 4 నుంచి 8 గంటల వరకు లారీల రాకపోకలపై నగర పాలక సంస్థ, పోలీస్ శాఖ నుంచి నిషేధాజ్ఞలు ఉన్నా ప్రవేశిస్తున్నాయి. బస్సులు తిరిగే మెయిన్‌రోడ్లలోనే పార్కింగ్ చేసి వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో నిత్యం రద్దీగా ఉండే మాధవధార ఆర్అండ్‌బి జంక్షన్, మురళీనగర్ మసీదు సెంటరు, ఊర్వశి జంక్షన్ ప్రాంతాల్లో ఈ వాహనాల నిలిపివేతతో సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నా పోలీస్ అధికారులు మిన్నకుండిపోతున్నారు. భవన నిర్మాణ సామగ్రిని మోసుకొచ్చే ఇసుక లారీలు వీటిల్లో అత్యధికంగా ఉంటున్నాయి. బియ్యం లోడు లారీలు నేరుగా మురళీనగర్ ఎన్‌జీజీవోస్ కాలనీ 48 బస్ రూట్‌లో ఎక్కువగా రోడ్లపైనే నిలిపి షాపుల ఎదుట వ్యాపార కార్యకలాపాలు సాగిస్తుండటంతో 48ఎ బస్సులు తిరిగే రోడ్డు కుచించుకుపోతుంది. వాహనదారులు అపాయం అంచునే రాకపోకలు సాగిస్తున్నారు. జీవీఎంసీ అధికారులు, నగర పోలీసు యంత్రాంగం సంయుక్తంగా రహదారి నియమాలను అమలు చేయాలని ఈ ప్రాంతాల నివాసితులు కోరుతున్నారు.

ముగిసిన క్రాస్‌కంట్రీ చాంపియన్‌షిప్ పోటీలు



విజేత చిన్నారి భవ్యకు పతకం, ధ్రువపత్రం అందజేస్తున్న అతిథులు

విశాఖపట్నం స్పోర్ట్స్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా అథ్లెటిక్స్ సంఘం నిర్వహించిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ కమ్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఆదివారం ముగిశాయి. పోర్టు స్టేడియంలో జరిగిన ఈ మీట్‌కు అథ్లెటిక్స్ ప్రతినిధి ఎంవీ.పవన్ కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు, ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఈఏరాజు, మాజీ ఒలింపియన్ ఎంవీ మాణిక్యాలు, అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు డి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావు, ఇతర ప్రతినిధులు రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు: సీనియర్ పురుషుల 10 కి.మీ. విభాగంలో ఎంఎస్‌జె.వేదవ్యాస్, వి.రమేష్, డి.వి.అభిషేక్...మహిళల 10 కి.మీ. విభాగంలో టి.వాణి, కె.దివ్యదుర్గ, వి.జ్యోతి దుర్గ స్వరూప; అండర్-20 బాలుర 8 కి.మీ.లో బి.జగదీష్, సీహెచ్.వినోద్, అల్లంగి రమేష్‌కుమార్...బాలికల 6 కి.మీలో పప్పుల హాసిని, కె.ఎల్.అనూష; అండ్-18 బాలుర 6 కి.మీ.లో యు.జెశ్వాన్, రొంగలి హర్షిత్‌కుమార్, రొంగలి కృష్ణ కౌశిక్...బాలికల 4 కి.మీ.లో జి.గాయత్రి, కె.రాగిణి, ఎం.స్పందన; అండర్-16 బాలుర 2 కి.మీ.లో జి.కృష్ణ మోహన్ దొర, అక్కిరెడ్డి లోహిత్, జె.జోసఫ్ రోవన్...బాలికల 2 కి.మీ.లో జి.గాయత్రి, కె.రాగిణి, ఎం.స్పందన; అండర్-14 బాలుర ఒక కి.మీ.లో ఎస్.ఆనంద్, టి.రాము, ఎం.మహేష్, బాలికల విభాగంలో వై.ఆద్య విజేతలుగా నిలిచారు. విజేతలు ఈ నెల 24 నుంచి కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరగనున్న రాష్ట్ర స్థాయి టోర్నీలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఎం.నారాయణరావు తెలిపారు.

అనధికార నిర్మాణాలపై జీవీఎంసీ కొరడా



అనధికార నిర్మాణాన్ని తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నగరం లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆదివారం తొలగించారు. ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్)ను ప్రకటించింది. దీంతో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో భవనాలను పరిశీలిస్తున్నారు. ఆ సమయంలో బీపీఎస్ ప్రకటించిన తేదీ తర్వాత నిర్మించిన అదనపు అంతస్థులు ఉంటే వాటిని అధికారులు కూలగొట్టేస్తున్నారు. అందులోభాగంగా జోన్-4 పరిధి 29వ వార్డు ప్రకాశరావుపేటలో అదనంగా నిర్మించిన రెండంతస్థుల భవనం శ్లాబులు, 31వ వార్డు పరిధి చాకలిపేట, గాజువాకలోని శ్రీనగర్‌లో అనధికారభవనాలను తొలగించినట్టు చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన బీపీఎస్ ప్రకారం ఆగస్టు 31లోగా నిర్మించిన భవనాలను మాత్రమే క్రమబద్ధీకరిస్తారని, తర్వాత ఎవరైనా అనధికార నిర్మాణాలు చేపడితే తొలగిస్తామని హెచ్చరించారు.

నేత్రపర్వంగా అప్పన్న నిత్య కల్యాణం



సింహాచలం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణం ఆదివారం నేత్రపర్వంగా సాగింది. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని, ఉభయ దేవేరులను శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం శాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. స్వామివారికి మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

రూ.13.65 కోట్లతో డైట్ ఆధునికీకరణ: ఎమ్మెల్యే గంటా

భీమునిపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అప్‌గ్రేడ్ చేయడంలో భాగంగా ఆధునికీకరణ పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన కళాశాల ఆవరణలో రూ.13.65 కోట్లతో చేపట్టనున్న భవన సముదాయం పనులకు శంకుస్థాపన చేశారు.

పోలీసు శాఖకు శాశ్వత భవనాలు

... 5వ పేజీ తరువాయి

కళాశాలకు వెళ్లే మార్గం (ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురు రోడ్డు)లో ఉన్న ఎస్పీ బంగ్లాను సీనియర్ పోలీస్ ఆఫీసర్ల రీసెర్చి అండ్ ట్రైనింగ్‌కు అప్పగించారు. ప్రస్తుతం ఇక్కడ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కైలాసగిరిలోని ఆర్మ్‌డ్ రిజర్వు మైదానం, సిబ్బంది క్వార్టర్స్, ఇతర భవనాలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ సైబర్ సెక్యూరిటీ విభాగానికి కేటాయించారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో విశాలమైన మైదానం, క్వార్టర్స్ ఈ విభాగానికి కేటా యించారు. ఇదే ప్రాంతంలో గల ఎస్పీ అతిథి గృహాన్ని డీజీపీ రీజనల్ ఆపరేషనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు కేటాయించారు. ఆ భవనాలకు మరమ్మతులు చేయించి కొత్త విభాగాలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటుచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పారిశుధ్యం నిర్వహణపై దృష్టి

... 5వ పేజీ తరువాయి

గుర్తించారు. దీనిపై అధికారులతో మాట్లాడి కారణాలు తెలుసుకోవాలని నిర్ణయించినట్టు తెలిసింది.

కార్మికులతో మాటామంతీ

ఈ సందర్భంగా కమిషనర్ పారిశుధ్య కార్మికుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. రాత్రి సమయంలో పారిశుధ్య నిర్వహణపనులు, నగర పరిశుభ్రత, కాలుష్య నియంత్రణ, ప్రజల ఆరోగ్యం, నగర సుందరీకరణ వంటి కీలకమైన బాధ్యతలను కార్మికులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. అందరూ బాధ్యతతో పనిచేసి నగరానికి ప్రత్యేకగుర్తింపు తీసుకురావాలని కోరారు. వాణిజ్య ప్రాంతాల్లో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, సమయానికి వ్యర్థాలను తొలగించడం అత్యంత ముఖ్యమన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుకవైపు ఉన్న ప్యాకేజీ-15 ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ఏర్పాటుచేసిన దుకాణాన్ని తొలగించాలని, లేదంటే ప్రతీ దుకాణానికి రూ.పదివేలు జరిమానా విధించాలని పారిశుధ్య నిర్వహణ సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. రాత్రిపూట పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించాల్సిన శానిటరీ సూపర్‌వైజర్-2 ఫీల్డ్‌లో లేకపోవడంతో అతడి పనితీరుపై ఫోన్‌లో ప్రజారోగ్యవిభాగం అధికారుల నుంచి సమాచారం సేకరించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

చిన్నారులకు హెల్త్‌కార్డులు

... 5వ పేజీ తరువాయి

పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న 2,26,799 మంది చిన్నారులకు ఆరోగ్య సమాచారంతో కూడిన కార్డులను అందించింది. వీరిలో ఆరునుంచి ఐదేళ్లలోపు వయసు కలిగిన అంగన్‌వాడీ కేంద్రాల్లోని 90,152 మంది చిన్నారులు, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న 62,569 మంది, ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 74,230 మంది విద్యార్థులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఆరు నెలల నుంచి ఐదేళ్లలోపు పదివేల మంది, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 16 వేల మంది, ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 20 వేల మందికి కొత్త కార్డులను అందించారు. మొత్తంగా జిల్లాలో సుమారు 2.27 లక్షల మందికి పంపిణీ చేశారు.

పరీక్షల నిర్వహణ ఇలా..

రాష్ట్రీయ బాలస్వాస్థ్య ప్రోగ్రామ్ (ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా చిన్నారులకు ప్రభుత్వం ఏటా రెండుసార్లు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహిస్తోంది. మొదటి దశలో ఏఎన్ఎం, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్ఎహెచ్‌పీ) పాఠశాలలకు స్క్రీనింగ్ చేస్తారు. సమస్యలు గుర్తిస్తే రెండో దశ స్క్రీనింగ్ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళతారు. అక్కడ వైద్యుడు పరీక్షించి మందులు ఇస్తారు. అక్కడ పరిష్కరించలేని సమస్యలను గుర్తిస్తే డిస్ట్రిక్ ఎర్లీ ఇంట్రివెన్షన్ సెంటర్, బోధనాస్పత్రులకు తరలిస్తారు. అందుకు అవసరమైన ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఈ బాధ్యత స్థానిక ఆరోగ్యశాఖ సిబ్బంది చూసుకుంటారు. అవసరమైతే సర్జరీలు చేస్తారు. కొందరు చిన్నారుల్లో గ్రహణం మొర్రి, పుట్టుకతో వినికిడి సమస్య, మాట్లాడలేకపోవడం వంటి ఇబ్బందులను గుర్తిస్తే వైద్య సేవలు అందిస్తారు.

హెల్త్ కార్డులో సమాచారం

చిన్నారులకు అందించిన హెల్త్ కార్డు 'బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష' పేరుతో ఉంటుంది. వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత విద్యార్థికి సంబంధించిన ఆరోగ్య సమాచారాన్ని పొందుపరుస్తారు. ఈ హెల్త్ కార్డు (బుక్)లో చిన్నారి ఎత్తు, బరువుతోపాటు మరో ఏడు రకాల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలుంటాయి. విద్యార్థి వయసు, చదువు, స్కూల్/అంగన్‌వాడీ కేంద్రం, తల్లిదండ్రుల పేర్లు, చిరునామాతో కూడిన వివరాలు ఉంటాయి. ఈ స్క్రీనింగ్ ప్రక్రియలో వ్యాధులు (డిసీజెస్), శరీర అభివృద్ధిలో ఆలస్యం (డెవలప్‌మెంట్ డిలేస్), వైకల్యం (డిఫార్మిటీస్), డెఫిషియెన్సీ(లోపాలు) గుర్తిస్తారు. సమస్యలను తల్లిదండ్రులు ఆలస్యంగా గుర్తిస్తే మెరుగైన వైద్య సేవలు సాధ్యం కాదని ఆర్‌బీఎస్‌కే కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.హారిక తెలిపారు. వాటిని ముందుగా గుర్తించేందుకు వీలుగా ప్రభుత్వం స్క్రీనింగ్ చేయిస్తోందన్నారు.

శివాలయాల్లో నక్షత్ర పూజలు



గాజువాక / ఉక్కు టౌన్‌షిప్ డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో శివాలయాల్లో ఆరు ద్ర నక్షత్రం పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెకువజా మునే భక్తులు ఆలయాలకు వచ్చి పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే గాజువాక సనత్‌నగర్‌లోని ఏకాంబేశ్వర ఆల యంలో ఆలయ అర్చకులు స్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాం ట్ మరింత ప్రగతి సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు.

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలోని శ్రీఉమామహేశ్వర ఆలయంలో స్వామివా రికి ఆదివారం ఆరుద్ర నక్షత పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లమ్మ ఉత్సవం

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 7 (ఆంధ్ర జ్యోతి) : జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డి పాలెం, మింది, రామ్‌నగర్ కాలనీల ఆరాధ్య దేవత మల్లమ్మ పేరంటాల అమ్మవారి ఉత్స వం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సం దర్భంగా వేకువజామునుంచే భక్తులు అధి కంగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు పాల్గొన్నారు.

వైసీపీ సంతకాల సేకరణ

పెదగంట్యాడ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మెడికల్ కళాశాలలను పీపీపీ విధానం లో ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ నాయకులు ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిం చారు. పెదగంట్యాడలో జరిగిన కార్యక్రమం లో గాజువాక నియోజకవర్గం వైసీపీ ఇన్‌చా ర్జి తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

అబకస్ పోటీల్లో మెరిసిన విద్యార్థులు

పెందుర్తి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పెందుర్తిలో ఉన్న యునిక్ పాఠశాలలో వి ద్యార్థులు జోనల్ స్థాయి 'అబకస్ వేదిక్ మ్యాథ్స్' పోటీల్లో సత్తా చాటారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయిని విశాలాక్షి మాట్లాడు తూ తమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారని తెలిపారు. అనంతరం ఆ విద్యా ర్థులను ప్రిన్సిపాల్ కోనేటి ఆదినారాయణ అభినందించారు.

కిడ్నీ రోగికి ఆర్థిక సహకారం

ఆటోనగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రెండు సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న నమ్మిదొడ్డికి చెందిన ఉరు కూటి లావణ్య అనే మహిళకు వైద్యఖర్చుల నిమిత్తం 70వ వార్డు ఎల్‌వీనగర్‌కు చెందిన వసుధ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ దేనంకొండ కృష్ణం రాజు రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి ఆర్గనై జేషన్ ప్రతినిధులకు ఆదివారం అందజేశా రు. ఈ కార్యక్రమంలో సత్యసాయి ఆర్గనైజే షన్ సభ్యులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఆంధ్రా కింగ్ తాలూకా** : శరత్, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం),
- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతా రామయ్య (పరవాడ),
- **కాంత** :
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **ది గర్ల ఫ్రండ్** : శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 36, వంకాయలు (తెలుపు) 40, వంకాయలు (నలుపు) 46, గుత్తి/రవి వంకాయలు 42, బెండకాయలు 58, పచ్చిమిర్చి 40, బజ్జి పకోడి మిర్చి 58, కాకరకాయలు 48, బీరకాయలు 46, ఆనప కాయ 24,కాలీఫ్లవర్ 28, క్యాబేజి 20, క్యారెట్ 40, దొండకాయలు 32, బంగాళ దుంపలు 17, కాప్సికమ్ 64, అరటికాయ (పె) 7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 60, బరబాటి 42, పోటల్స్ 50, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 40, బద్ద చిక్కుడు 40, దోస కాయలు 22, పోటల్స్ 54, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 35, బీట్‌రూట్ 44, బీన్స్ (పెన్సిల్) 64, కీరదోస 22, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద దుంప 50, దేముడు చిక్కుడు 60, గ్రీన్‌పీస్ బటాని 90, గోరు చిక్కుడు 50, కూర పెండలం 38, పనసపొట్టు 200, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 66, కొత్తిమీర (పెద్ద కట్ట) 25, పుదీన 5, చుక్కకూర 3, పాల కూర 3, తోటకూర 3, మామిడికాయలు 80, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 32, మామిడి అల్లం 64, బొప్పాయి 34.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	640
విజయనగరం	644
శ్రీకాకుళం	644

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	125
లైవ్ ధర	145
విత్ స్కిన్	260
స్కిన్‌లెస్	270

నేడు నిర్వాసిత నిరుద్యోగుల భారీ ధర్నా

- ఉక్కుప్రధాన గేటు ముందు కుటుంబ సభ్యులతో ఆందోళన
- రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని విన్నపం

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంట్ కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులు నేడు ఉపాధి కల్పించకపోతే మరణానికి అనుమతి ఇవ్వాలని స్వయంగా కలెక్టర్‌ను కోరుకునే స్థితిలో ఉన్నారు. దీనికి యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలేనని వారు పేర్కొంటున్నారు. ఇటీవల తొలగించిన కార్మికుల్లో నిర్వాసితులు ఎక్కువ ఉండడంతో వారు ఆందోళన బాట పట్టారు. దీనిపై గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కల్పించుకుని, నిర్వాసితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. నిర్వాసితులకు వెంటనే న్యాయం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అయినా ఫలితం కనిపించలేదు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణ సమయంలో సుమారు 17వేల మందిని గుర్తించి వారికి నిర్వాసిత



స్టీల్‌ప్లాంట్ వ్యూ

గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అప్పుడు 7 మందికి ఉపాధి కల్పించారు. ప్లాంట్ విస్తరణ సమయంలో మరో 3 వేలమందిని గుర్తించి ఉపాధి కల్పించారు. మిగిలిన వారు ప్లాంట్‌లో ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. శాశ్వత పోస్టులు ఇవ్వకపోయినా కనీసం కాంట్రాక్టు పోస్టులు అయినా ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఇటీవల తొలగించిన కాంట్రాక్టు కార్మికుల్లో ఎక్కువ నిర్వాసిత కార్మికులు ఉన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం సోమవారం ప్లాంట్ ప్రధానగేటు ముందు నిర్వాసితులు కుటుంబాలతో సహా భారీ ఎత్తున ధర్నా చేస్తామని నాయకులు తెలిపారు.

అధిక సంఖ్యలో హాజరు కావాలి



మేము ఎన్ని పోరాటాలు చేస్తు న్నా యాజమాన్యం కనీసం పట్టించుకోవడంలేదు. కాంట్రాక్టు కార్మికులుగా కొనసాగుతున్న నిర్వాసితులను టార్గెట్ చేసి యాజమాన్యం తొలగిస్తోంది. దీంతో దిక్కు తోచని స్థితిలో నిర్వాసితులు ఉన్నారు. నూతన ఉద్యోగాల కల్పనలో రాష్ట్రప్రభుత్వం ఉంది. అయితే స్టీల్‌ప్లాంట్ లో తొలగించిన కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలి. సోమ వారం నాటి ధర్నాకు భారీ ఎత్తున నిర్వాసితులు హాజరు కావాలి.

- కె.వంశీకృష్ణ, నిర్వాసిత సంఘం నాయకుడు

'ట్రాఫిక్ సోల్జర్స్' వచ్చేస్తున్నారు!



'ట్రాఫిక్ సోల్జర్స్' ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చి

గాజువాక, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గాజువాక ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ సోల్జర్స్ ముందుకు రావడం అభినందనీయమని, ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషించాలని నగర సీపీ శంఖబ్రతబాగ్చి అన్నారు. గాజు వాక ట్రాఫిక్ సీఐ మహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నియమి ంచిన వాలంటీర్ సోల్జర్స్ కార్యక్రమాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగ సీపీ మాట్లాడుతూ గాజు వాక సమీపంలో పరిశ్రమలు ఎక్కువగా ఉండడంతో ట్రాఫి క్ సమస్య ఎక్కువగా ఉందని, ఈ క్రమంలో ట్రాఫిక్ పెరు గుతోందన్నారు. వాలంటీర్ సోల్జర్స్ పోలీసుల సహకారంతో ట్రాఫిక్‌ను నియంత్రించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తకు ఆర్థిక సాయం

అగనంపూడి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తలారి సాయి మహర్షి కుటుంబానికి స్థానిక జనసేన కార్య కర్తలు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. వేపచెట్టు జంక్షన్‌లో ఉన్నా పార్టీ కార్యాలయంలో గాజువాక నియోజక వర్గం జనసేన నాయకుడు వెంకటరమణ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు రూ. 75 వేల చెక్కును అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు జనసైనికులు ముం దుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగులకు సత్కారం

అగనంపూడి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 79వ వార్డు అగనంపూడి పాతదానబోయినపాలెం రామా లయం ప్రాంగణంలో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగులను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ విధి నిర్వాహణలో వారు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం బీమా, పింఛను పథకాలపై విశ్రాంతి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కథ మొత్తం పది రూపాయల చుట్టూనే

- 'పైసావాలా' చిత్ర నిర్మాత పైడిరాజు

మల్కాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): 'పది రూపా యల చుట్టూనే 'పైసావాలా' సినిమా మొత్తం తిరుగుతుం ది' అని నిర్మాత నూనెల పైడిరాజు అన్నారు. 'పైసావాలా' సినిమా ప్రమోషన్ మల్కాపురం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశ్‌నగర్‌లో ఉన్న ఏడు అమ్మవార్ల ఆల యంలో ఆదివార ం రాత్రి జరిగింది. అనురాజ్ ఎంటర్టైన్మెంట్స్, ఫైవ్ ఎలిమె ంట్స్ క్రియేషన్స్, పీజే దేవీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాను మల్కాపురం గ్రామానికి చెందిన నూనెల పైడి రాజు నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా షూటింగ్ విశాఖ పరిసరా ప్రాం తాలలో దాదాపు 25 రోజులు చేశామని తెలిపారు. తాను ప్రతినా యకుడి పాత్ర పోషించానని తెలిపారు. డిసెంబరు 12న రాష్ట్ర వ్యాప్తంగా సినిమాను థియోటర్‌లలో విడుదల చేస్తు న్నామని తెలిపారు. సినిమా పెద్ద హిట్ అవ్వాలని గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 'పైసావలా' చిత్ర బృందం పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారు లకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యా, ఉపాధి అవకా శాలు ఎక్కువగా ఉంటాయని స్టీల్‌ప్లాంట్ అరబిందో పాఠశా ల కరస్పాండెంట్ వి.రామారావు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీ ల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆదివారం పాఠశాలలో అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ఎన్.ఎ.డి.జంక్షన్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 90వ వార్డు ఎన్ఏడీ ఫ్లైఓవర్‌పై గుర్తుతెలియని వ్యక్తి మర ణించాడు. ఆ వ్యక్తికి సంబంధించిన ఎటువంటి ధ్రువ పత్రా లు లభించకపోవడంతో ఎయిర్‌పోర్టు పోలీసులు ఈ విష యాన్ని కార్పొరేటర్ బొమ్మిడి రమణకు తెలియజేశారు. దీం తో ఆయన సొంతఖర్చులతో దహనసంస్కారాలు జరిపిం చారు. ఈ కార్యక్రమలో ఎయిర్‌పోర్టు కానిస్టేబుల్ సుధాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప రథయాత్ర

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : షీలాన గర్ అయ్యప్పస్వామి ఆలయంలో ఏటా నిర్వహించే మండల దీక్షలలో అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారిని అధిష్టింపచేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కిరెడ్డి పాలెం, రామ్‌నగర్, బీహెచ్‌పీవీ టౌన్‌షిప్, నాతయ్యపాలెం, హరిజన జగ్గయ్యపాలెం, షీలానగర్ కాలనీల మీదుగా స్వామివారిని ఊరేగించారు.

ద్వారకా తిరుమల నుంచి విశాఖకు కాలినడక

- కూటమి అధికారంలోకి వస్తే ద్వారకా తిరుమల నుంచి విశాఖ కాలినడకన వస్తానని మొక్కు
- జడ్పీటీసీ మాజీ సభ్యురాలు లక్ష్మీరమణికి ఎమ్మెల్యే వెలగపూడి సాదర స్వాగతం

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వైకాపా ప్రభుత్వ దుష్ట పరిపాలన నుంచి విముక్తి లభించి, కూటమి అధికారంలోకి వస్తే ద్వారకా తిరుమల నుంచి సింహాచలం వరకూ కాలి నడకన వస్తానని మొక్కుకున్న జెడ్పీ టీసీ మాజీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి, ఆమె కుమారుడు సంజీవ్ చౌదరిలకు ఆదివారం ఎంవీపీ కాల నీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు సాదర స్వాగతం పలికారు. పదిహేను రోజుల క్రితం ద్వారకాతిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని బయలు దేరి, శనివా రం విశాఖ చేరుకున్నారు. భగవంతుడి దయ వల్ల దుష్టపరిపాలన అంతమై మహిళల మేలు కోరే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని రమణి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడుపై అభిమానంతో ఒక మహిళ అయి నప్పటికీ మూడు వందల కిలోమీటర్ల దూరం కాలినడకన వచ్చిన రమణి అభినందనీయురాలని వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోతనరెడ్డి, బాపిరాజు, బుగత సత్యనారాయణ, మోహనరావు పాల్గొన్నారు.



ద్వారకా తిరుమల నుంచి నడిచి విశాఖవచ్చిన లక్ష్మీరమణి

నేరాల నియంత్రణపై అవగాహన

వేపగుంట, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): శివారు ప్రాంతాల ప్రజలు కొత్త వ్యక్తులపై ఎప్పటికప్పుడు సమాచారం ఆరా తీస్తూ ఉండాలని పెందుర్తి క్రైమ్ సీఐ చంద్రమౌళీ అన్నారు. పెందుర్తి పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న నేరాలపై వేపగుంట దగ్గర వరలక్ష్మీనగర్‌లో ఆదివారం అవగాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు వీధిలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వ్యక్తుల మీద నిఘా ఎక్కువ ఉంచాలని తెలిపారు. మహిళలు బయటకు వెళ్లే సమయంలో విలువైన ఆభరణాలను ధరించవద్దని సూచించారు. సైబర్ సీఐ.లంకాభాస్కర్ మాట్లాడుతూ వాట్సప్, మెయిల్ వంటి సోషల్ మాధ్యమాల్లో ఏ విధంగా వ్యవహరించాలి, అదే విధంగా తెలియని వారికి ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజకీయాలకు కులం రంగు పులమవద్దు

- అందరి ఓట్లతో అన్ని పదవులు గెలిచాను
- కాపుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

ఆరిలోవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాజకీయాల కు కులం రంగు పులమరాదని ఎమ్మెల్సీ బొత్స సత్యనా రాయణ అన్నారు. కాపు యువసేన అధ్యక్షుడు సేనాప తి వెంకటేష్ ఆధ్వర్యంలో ముడసర్లోవ పార్కులో ఆదివా రం ఏర్పాటు చేసిన కాపుల ఆత్మీయ సమావేశానికి ఆ యన హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారా యణ మాట్లాడుతూ కులం తల్లి లాంటిదన్నారు. ఎవరైనా త న కులం పేరు చెప్పుకోవడానికి భయపడకూడదని, ధైర్యంగా చెప్పుకోగలగాలన్నారు. రాజకీయాల్లోకి వచ్చాక అన్ని కులాల మద్దతుతో తాను ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీగా ఎంపి కయ్యానని పేర్కొన్నారు. కానీ తన కులం కార్డు వల్లే మంత్రి పదవి తనను వరించిందన్నారు. అవసరమైనప్పుడు కుల సంఘాలను ఆదుకొని తగిన సహకారం అందించాలన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపా ల్, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ, మాజీ మంత్రి గుడివాడ అ మర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాలవలస యశ స్విని, శివశంకర్‌లు మాట్లాడుతూ కాపులంతా ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా ఈ ఆ త్మీయ సమావేశాన్ని ఇంత పెద్దఎత్తున ఏర్పాటు చేసిన వెంక టేష్‌ను అందరూ అభినందించారు. మాజీ ఎమ్మెల్యే చింతల పూడి వెంకటరామయ్య, కొండా రాజీవ్‌గాంధీ, ఆకుల అప్పల సూరి, కంచర్ల సందీప్, గంట్ల శ్రీనుబాబు, పెద్దింటి ఉషశ్రీ, మజ్జి దేవిశ్రీ, ఏడువాక సన్యాసిరావు, అన్నం తిరుపతిరావు, డాక్టర్ నరాగరాజు, పలక శ్రీరామమూర్తి తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి.

రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో అత్యవసర సేవలు

24/7 ఎమర్జెన్సీ, ఓపీడీ సెంటర్‌ను ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి

సిరిపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సిరిపురంలోని రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో 24/7 అత్యవసర సేవలందించేందుకు ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ, ఓపీడీ కౌంటర్‌ను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వచ్చే అన్ని రకాల వ్యాధులకు అధునాతన వైద్యం అందించేలా రెయిన్‌బో ఆస్పత్రి నిర్వాహకులు ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. పిల్లలు బాగుంటేనే, కుటుంబాల్లో ఆనందం ఉంటుందన్నా రు. తల్లీ బిడ్డల ఆరోగ్య సంరక్షణలో వైద్యుల పాత్ర ఎంతో ఉంటుందని తెలిపారు.పిల్లలు ఆరోగ్యవంతు లుగా ఉండాలన్న తపన ప్రతి తల్లిదండ్రుల్లోనూ కనిపిస్తుందని, వారి మన్ననలు పొందేలా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సేవలు అందించాలని సూచించారు. సీనియర్ కన్సల్టెంట్ పిడియాట్రిషియన్ డాక్టర్ రజనీ ముఖర్జీ మాట్లాడుతూ పిల్లల కు అత్యవసర వైద్యం అందించి, వారి ప్రాణాలకు రక్షణగా నిలిచేందుకు ఆస్పత్రిలో అత్యవసర సేవల కేంద్రం ప్రారంభించామన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు ఓపీడీ సేవలు కొనసాగుతాయని డాక్టర్ శాశ్వత్ మహంతి తెలిపారు. అనంతరం కమిషనర్‌ను ఆస్పత్రి నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చుప్పన రాగసుధ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ శంఖబ్రత బాగ్చి

'స్టీల్‌సిటీ ఆర్టీసీ డిపో కొనసాగింపునకు ప్రభుత్వం కృషి'

కూర్మన్నపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్టీలుసిటీ ఆర్టీసీ డిపో తరలింపును నిలిపివేయడానికి ఎన్ఎంయూ కృషి ఫలించబోతోందని ఆర్టీసీ ఎన్ఎంయూ ప్రధాన కార్యదర్శి వైశ్రీనివాసరావు అన్నా రు. స్టీలు సిటీ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఆదివా రం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ స్టీల్‌సిటీ డిపో కోసం 101 రోజులుగా డిపో కార్మికులు రిలే నిరాహార దీక్షలను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీతో నిలిపి వేస్తున్నామన్నారు. ఉక్కు యాజమాన్యంతో స్టీలుసిటీ డిపో లీజు ముగియడంతో రూ.133 కోట్లు చెల్లించాలని,లేని పక్షంలో డిపోని ఖాళీ చేయాలని ఆర్టీసీ యాజమా న్యానికి ఉక్కు యాజమాన్యం నోటీసులు జారీ చేసి ందన్నారు. ఈ లీజును 33 ఏళ్లకు పొడిగించాలని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులకు, ఆర్టీసీ ఎండి, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ విజయనగరం జోన్, ఏపీపీటీడీ ఆర్టీసీ యూనియన్లను రాష్ట్ర కమిటీ కోరిందన్నారు. త్వరలోనే డిపో నిలుపుదల, లీజు గడువు పొడిగి ంపుపై ఆదేశాలు రాబోతున్నాయని అన్నారు. స్టీల్ సిటీ ఆర్టీసీ డిపో సమస్యను ఎమ్మెల్యే పల్లా సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల వద్దకు తీసుకెళ్లారని, పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ హామీ ఇచ్చారు.

విశాఖ ఉక్కు సమస్యలు పరిష్కరించండి

- ఎంపీలకు 'సీ' ప్రతినిధుల వినతి



ఎంపీ లావుకు వినతిపత్రం సమర్పిస్తున్న ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు

విశాఖపట్నం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విశాఖ ఉక్కు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విశాఖ ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు ఆదివారం పలువురు ఎంపీలను ఢిల్లీలో కలిసి వినతిపత్రాలను సమర్పించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నాయకుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కోలా పార్లమెంట్ సభ్యులు ఎం.మల్లేష్ బాబు, బెంగళూరు రూరల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎన్ మంజునాథలను కలిసిన సీ ప్రతినిధులు కాటం ఎస్ఎన్ చంద్రరావు, కేవీడీ ప్రసాద్ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉక్కు రంగాన్ని స్ట్రాటజిక్ రంగంలో పెట్టాలని, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో విలీనం చేయాలని కోరారు. ఏ రంగంలో అయినా ఆరోగ్యకరమైన పోటీ కీలక మైన దని, ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఉండడం అత్యంత అవశ్యకమన్నారు. దీనిపై స్పందించిన ఎంపీలు కేంద్ర ఉక్కుశాఖా మంత్రి కుమారస్వామి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది

- సినిమా నటుడు సుమన్



మాట్లాడుతున్న ప్రముఖ నటుడు సుమన్

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని ప్రముఖ సినీహీరో సుమన్ తల్వార్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సీ భవన్‌లో 'ఆంధ్రప్రదేశ్ వడోకాయ్ కరాటే డూ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మ విశ్వాసం, ఏకాగ్రత పెరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులకు సర్టిఫికేట్లను అందజేశారు . ఈ కార్యక్రమంలో బీజేపీ గాజువాక ఇన్‌చార్జి కరణం రెడ్డి నరసింగరావు, సౌత్ ఇండియా అధ్యక్షుడు సతీశ్‌కుమార్ తదితర నాయకలు పాల్గొన్నారు.

జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా అలమండ రాజు



అలమండ రాజుకు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యునిగా 69 వార్డు టీడీపీ వార్డు అధ్యక్షుడు అలమండ రాజు నియమితులైయారు. ఈ మేరకు నియామక పత్రాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాక టీడీపీ కార్యాలయంలో రాజుకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు, గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని అన్నారు.